# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 23, అక్టోబర్, 2022 | 16 పేజీలు


## రైతులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దు



2లో..

# పత్తి రైతుకు తప్పని కష్టాలు



ధర ఉన్నప్పటికి, దిగుబడుల పై అన్నదాతలు ఆందోళన

ఖరీఫ్‌లో తెగుళ్ల వ్యాధితో విలవిల

దిగుబడులు లేక పెట్టుబడులు మీదపడే ప్రమాదం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: తెల్లబంగారం రైతుల ముఖాలు తెల్లబోతున్నాయి. ఈ ఖరీఫ్ సీజన్‌లో తెల్లబంగారం పై గంపెడు ఆశలు పెట్టుకోని సాగు చేసిన రైతులను తెగుళ్లు, వానల రూపంలో నిండా ముంచాయి. వీటి కారణంగా రైతులు ఆశించినంతగా పత్తి పంట దిగుబడులు రాకపోవడంతో దిగాలు చెందుతున్నారు. వ్యవసాయ రంగంలో వరి పంట సాగు తరువాత అంత విస్తీర్ణంలో పత్తి పంటను సాగు చేస్తుంటారు.ఇప్పటికి ఎక్కువగా మంది రైతులు పత్తి పంట సాగు చేసి,దాని మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

2 లో..

# ఏకరూపం రెండవ జత బహుదూరం..!

- ప్రభుత్వ పాఠశాలలో అందని రెండవ జత దుస్తులు
- జిల్లా విద్యాధికారులు చెప్పేది 100%, జరిగేది 50%



ప్రభాతవార్త విద్యావిభాగం, వరంగల్: విద్యా సంవత్సరం ప్రారంభమైన విద్యార్థులకు ప్రభుత్వమిచ్చే ఏకరూప దుస్తులు ఇంకా రెండో విడత అందలేదు. జూన్‌లో పాఠశాల ప్రారంభించిన ఇప్పటివరకు విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో రెండు జతల ఏకరూప దుస్తులు పంపిణీ చేయకపోవడంతో పేద విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. ఒక విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి, విద్యార్థినీకి రెండు జతల దుస్తులు ఇవ్వాలి. పాఠశాలకు ప్రభుత్వం విద్యార్థుల దుస్తులకు అవసరమైన వస్త్రాన్ని పంపిస్తోంది. దర్జీలు వచ్చి కొలతలు తీసుకొని కుట్టి ఇవ్వగా ప్రధానోపాధ్యాయులు పంపిణీ చేస్తారు.

2 లో..

# అర్హత ఉన్నా అందని ఆసరా పెన్షన్

పెన్షన్ రాకపోవడంతో ఆవేదన చెందుతున్న బాధితులు

ఆసరా పెన్షన్ అందని ద్రాక్షేనా..!



నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసరా పెన్షన్ అర్హత ఉన్నా అందని ద్రాక్షలా మారిందని పలువురు బాధితులు ఆందోళన చెందుతున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని పలు గ్రామాలలో చోటుచేసుకుంది.

8లో..

# టపాసుల దందా నిబంధనలకు నీళ్లు

- లెక్కాపత్రం లేకుండా అమ్మకాలు
- మామూళ్ల మత్తులో అధికారులు



2 లో..

# రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

## - ఏసీపీ జూపల్లి శివరామయ్య

*పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త*



రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలలో పాల్గొంటే పీడీ యాక్టు నమోదు చేస్తామని పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య హెచ్చరించారు. శనివారం పరకాల, నడికూడ మండలంలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీషీట్ నమోదు చేయడం వల్ల జీవితంతో పాటు సమాజంలోని విలువ కోల్పోవడం జరుగుతుందని వారి మీద ఆధారపడి జీవించే భార్య పిల్లలు రోడ్డుపాలవుతారని సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఎలాంటి తగాదాలకు గొడవలకు తల దూర్చొద్దని, భూతగాదాలు సెటిల్మెంట్ చేయొద్దని, లా అండ్ ఆర్డర్ సమస్యలు తీసుకురావద్దని సూచించారు. మంచి క్రమశిక్షణతో కలిగి ఉండాలని భవిష్యత్తులో మంచి ప్రవర్తన కలిగి వ్యక్తులపై రౌడీ షీటర్లను తొలగించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి నేరస్తుడిపై పటిష్ట నిఘా నిరంతరం ఉంటుందని, చట్టవ్యతిరేకమై కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన వారిపై తక్షణ చర్యలు ఉంటాయని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. పరాకలను ప్రశాంతంగా ఉంచడమే తమ ద్యేయమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలను ఉపేక్షించబోనని తెలిపారు. ప్రజల స్వేచ్ఛకు శాంతి భద్రతలకు భంగం కలిగిచాలనే ఆలోచనలన చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. మీ ప్రాంతాలలో ఏదైనా అల్లర్లు, గొడవలు జరిగేతే వెంటనే సదరు సమాచారాన్ని పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ పుల్యాల కిషన్, ఎస్ఐ ప్రశాంత్‌బాబు, శివకృష్ణ, హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దోపిడి ముఠా సభ్యుడు అరెస్ట్

## వరంగల్ పోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి

*వరంగల్ క్రైం అక్టోబర్ 22ప్రభాతవార్త :*



వరంగల్ ఫోలీస్ కమీషనరేట్ పరిదిలో ఇంటిలో ఒంటరిగా ఉన్నవారని చంపుతామని బెదిరంచి దోపిడీలకు పాల్పడుతున్న ముఠాలోని సభ్యుడిని సిసిఎస్ లింగాల ఘనపురం పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందుతులనుండి మూడుక్షల పదివేల రూపాయల విలుచేసే బంగారు ఆభరణాలను, రెండు సెల్ ఫోన్లను స్వాదీనం చేసుక్నున్నారు. ఈ అరెస్ట్‌కు సంబందించి వరంగల్ పోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి వివరాలు వెల్లడిస్తూ పోలీసులకు చిక్కిన నిందితుడు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఫర్మాన్ ఖాన్ ముంబైలో పండ్ల వ్యాపారం చేసేవాడు. నిందుతుడు జైలునుండి విడుదలైన తర్వాత మఠాలోని సభ్యుడు తారీఫ్ సూచన మేరకు వరంగల్ లోని రెడ్డిపాలెంలో నివాసం నివాసం ఉంటున్న మిగతా మిత్రులను కలుసుక్నున్నాడు. నిందుతులు లింగాలఘనపురంలో పోలీస్ స్టేషన్ పరిదిలోని నెల్లుట్ల గ్రామంలో ఒంటరిగా ఉన్న మహిళ ఇంట్లో చోరబడి చంపుతామని బెదిరంచి భీరువాలోని 250గ్రాముల బంగారు ఆభరజణాలు, ఢెబ్బై వేల నగదు ఎటిఎం కార్డును చోరీచేశారు. చోరీచేసిన సొత్తులోంచి కొంత మొత్తాన్ని ప్రస్తుతం ప్రదాన నిందుతుడు సోనూసింగ్ పోలీసులు అరెస్ట్ చేసిన ముఠాసభ్యుడు ఫర్మాన్ ఖాన్‌కు ముట్టచెప్పడంతో నిందితులు వారి వారి స్వగ్రామాలకు తిరిగి వెల్లారు. తర్వాత నెల్లుట్లలో జరిగిన దోపిడీపై ప్రత్యేక దృష్టి సారించిన ఫోలీసులు క్రైం అదనపు డిసిపి కె.పుష్పారెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ సిసిఎస్, సంయుక్తంగా దర్యాప్తు చేపట్టి ఇందులో సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో శనివారం ఉదయం క్రైం ఎసిపి డెవిడ్ రాజు, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ ఎల్.రమేష్ కుమార్, శ్రీనివాస రావు. లింగాల ఙనపురం ఇన్స్‌పెక్టర్ సంతోష్, సైబర్ క్రైం ఇన్స్‌పెక్టర్ జనార్ధన్ రెడ్డి, తదితర సిబ్బందిని పోలీసన కమీషనర్ అభినందించారు.

# నగల దొంగతనం కేసులో ముగ్గురు అరెస్టు

## 7 కేజీల వెండి, నాలుగు తులాల బంగారం స్వాధీనం ఒకరిపై పీడీ యాక్టు కేసు నమోదు ఏఎస్పీ అశోక్ కుమార్

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*



నగల దొంగతనం కేసులో ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 7 కేజీల వెండి వస్తువులు, నాలుగు తులాల బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ అశోక్ కుమార్ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేక రుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ శనివారం ఉదయం మంగపేట ఎస్ఐ సాహెర్ బాబా ఆధ్వర్యంలో కమలాపురం గ్రామంలోని హనుమాన్ గుడి వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించ దంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, వారి వద్దఉన్న నల్లని సంచిలో వెండి, బంగారు వస్తువులు ఉన్నాయని విచారణలో తేలింది. కమలాపురం గ్రామానికి చెందిన నిమ్మల వినయ్ కుమార్ తండ్రి సమ్మయ్య వయస్సు (19) కులం యాదవులు, వృత్తి కూలి పని అని తెలిపారు. మిగతా ఇద్దరు మైనర్ బాలురు అని తెలిపారు. వినయ్ కుమార్ మంగపేటలోని శ్రీ లక్ష్మీ జ్యుయలరీ యజమాని సంధీప్ షాపులో దొంగ తనం చేశాడని గతంలో పలు దొంగ తనాలకు పాల్పడిన వస్తువులను సంధీప్ షాపులో విక్రయించడం జరిగిందని, ఈ సందర్భంలో షాపును పరిశీలించి అదే షాపులో దొంగతనానికి పాల్పడినట్లు వినయ్ కుమార్‌ని విచారించగా తెలిపినట్లు ఏఎస్పీ తెలిపారు. వినయ్ కుమార్‌పై ఇప్పటి వరకు 8 కేసులు నమోదై వున్నందున ఇతనిపై పీడీ యాక్టు కేసును నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఏఎస్పీ తెలిపారు. మరో ఇరువురు మైనర్ బాలురు అయినందున వరంగల్ జూనియర్ సివిల్ కోర్టుకు పంపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీమాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు ప్రతి ఒక్కరు నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఇటువంటి దొంగతనాలు, నేరాలను



అరికట్ట వచ్చని సూచించారు. అలాగే ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చుట్టు పక్కల వారికి తెలియ జేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సీఐ రాజు, మంగపేట పేట ఎస్ఐలు సాహెర్ బాబా, రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా గుడుంబా తయారి సామాగ్రి పట్టివేత

*పర్వతగిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

మండలంలోని సంగెమ్ చింతపల్లి రైల్వేస్టేషన్ వద్ద వరంగల్ జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ మురళీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మహారాష్ట్ర నుండి పర్వతగిరి తుక్యాతండాకు తరళింపబడుతున్న వెయ్యి కిలోల నల్ల బెల్లం, 200 కిలోల పట్టికను స్వాధీనం చేసుకొని పర్వతగిరి తుక్యాతండాకు చెందిన అజ్మీర కేథీరాం, అజ్మీరా భద్రమ్మ, చింతకుంట తండాకు చెందిన భూక్య రమ, ధరంసోతు తండాకు చెందని దారవత్ భద్రు, నెక్కొడ గొల్లపల్లి తండాకు చెందిన వాంకుడోతు వంశీ కృష్ణ, అడ్డబాటతండాకు చెందిన బోడ రాజులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ పవన్ తెలిపారు. ఈ తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, వర్ధన్నపేట ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు



## పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం

### పరకాల సిఐ పుల్యాల కిషన్

*పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త*



దేశ రక్షణ, ప్రజల శాంతి భద్రతల కోసం అహర్నిషలు శ్రమిస్తూ విధి నిర్వాహణలో ప్రాణాలర్పించి అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని సిఐ పుల్యాల కిషన్ అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ దేశ రక్షణ, ప్రజల శాంతి భద్రతలను కాపాడేందుకు విధి నిర్వాహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం అన్నారు. పోలీసులపై నక్సలైట్లు, ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో అమరులైన పోలీసుల సేవలు ఎనలేనివని కొనియాడారు. దేశరక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల కోసం, సంరక్షణఖు పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా ముందుంటుందని ఆయన తెలిపారు. అమరవీరులైన పోలీసుల జ్ఞాపకాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి 30 వరకు పోలీసు సంస్కరణ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రశాంత్‌బాబు, శివకృష్ణ, హరికృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటాం

*చిన్నగూడూరు,అక్టోబర్ 22, ప్రభాతవార్త*



సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎంతోమంది గొప్ప నాయకులను, మేధావులను తయారుచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రావుల రాంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొందరు కోవర్టు రాజకీయ నాయకుల వలన కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు వస్తుందని, అంతేగాని రేవంత్‌రెడ్డి వలన కాదని, రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్త అండగా ఉంటారన్నారు. తెలంగాణాలో పార్టీ బలహీనంగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి తన భుజస్కంధాల పైన వేసుకొని మరీ పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. కోవర్టు నాయకులు ఎంత వ్యతిరేకించినా, భాదపెట్టినా ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. రాబోవు ఎన్నికల్లో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తుందని అది కూడా రేవంత్ రెడ్డి ద్వారానే సాధ్యమవుతుందన్నారు.

## బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

*రాయపర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త*



బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని మైలారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బండారి రాజు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చికటాయపాలెం గ్రామానికి చెందిన వేల్పుకొండ బుచివీరయ్య ఈ నెల 17న తన టూవిలర్‌పై కూలి డబ్బుల కోసం రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి బయలుదేరగా మార్గమధ్యలో మొరిపిరాల వద్ద బైక్ అదుపుతప్పి పడిపోవడంతో అటుగా వెళుతున్న వారు చూసి 108కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్‌లో వరంగల్‌లో ఎంజిఎం హాస్పిటల్‌కు తరళించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడని తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పరకాల వార్త

## అలుపెరగని ఉద్యమకారుడు నాయిని

### బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను



పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కార్మికుల పక్షపాతి, అలుపెరగని ఉద్యమకారుడు, గొప్ప నాయకుడు నాయిని నరసింహారెడ్డి అని పరకాల పట్టణ బీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయిని నర్సింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ నిరంతరం కార్మికులు, పేద ప్రజల కోసం పరితపించే మహోన్నత వ్యక్తి నాయిని నర్సింహారెడ్డి అని కొనియాడారు. ప్రజలలో మనస్సులలో చిరస్థాయిగా నిలిచిపోయే మహనీయుడు నాయిని అని అన్నారు. నాయిని మృతి టిఆర్ఎస్ పార్టీకి, ప్రజలకు తీరని లోటు అంటూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు, పసుల లావణ్య రమేష , శనిరగపు రజినీనవీన్, మార్క ఉమాదేవి రగుపతిగౌడ్, కోఆప్షన్ సభ్యులు ఎండి.షబ్బీర్‌అలీ, డైరెక్టర్లు పంచగిరి శ్రీనివాస్, చెరిపల్లి సునితశంకర్, నక్క చిరంజీవి, బొచ్చు వెంకటేష్, బొచ్చు జెమినీ, బొచ్చు జేపి రాజా రమేష , దుప్పటి సుజయ్‌రానా, ఎండిబియాబాని, సాజిద్, మున్నా, బదర్, బాయ్ పోషనపెల్లి నాగరాజు, ఏరుకొండ అవినాశ్, బండి వెంకటేష్, చెరిపెల్లి రాజేందర్, సిలువేరు మనోహర్ పాల్గొన్నారు.

## రాయల్ సీడ్స్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు

పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త



రాయల్ సీడ్స్ వారి రణధీర్ పత్తిరకం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని రణదీర్ కంపెనీ ప్రతినిధి అనిల్‌దకుమార్ అన్నారు. శనివారం పరకాల మండలంలోని నాగారం గ్రామంలో రాయల్‌సీడ్స్ రణధీర్ పత్తి రకం పంటను రైతులతో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు మాచబోయిన రాజయ్య రాయల్‌సీడ్స్ వారి రణధీర్ పత్తి రకం పంట వేశారన్నారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు సందర్శించారు. సుమారుగా 700 మంది ఈ పత్తి పంట క్షేత్ర పరిశీలనకు వచ్చారు. రైతు మాట్లాడుతూ ఆ రకం పత్తి పంట వేయడం వలన మంచి దిగుబడి వస్తుంది అదే విధంగా పంట అధిక వర్షాలకు తట్టుకొని చీడ పీడలను తట్టుకుంటుందని చెప్పారు. పత్తి సాగు గురించి పలు సూచనలు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రణదీర్, కంపెనీ డీలర్ నవత బ్రదర్స్, శివాజీరావు, కంపెనీ ప్రతినిధులు, మల్లారెడ్డి, హరీష్, రాజు, కుమార్, అంజనేయులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కొమరంభీం ఆశయాలను సాధించాలి



### – పరకాల పట్టణ బీఆర్ఎస్ నేతలు

పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జంగల్, జమీన్ నినాదంతో అడవిబిడ్డల హక్కుల కోసం పోరాడి అమరుడైన కొమ్రంభీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పరకాల పట్టణ బీఆర్ఎస్ నేతలు అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అద్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో పోరాట యోధుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమ్రంభీమ్ జీవితమంతా పోరాటాలతోనే గడిచిందని చెప్పారు. తన ప్రజల కోసం, తాను నమ్మిన సిద్దాంతాల కోసం, బానిసత్వపు సంకెళ్ల తెంచడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని, పోరాట యోధుడని కొనియాడారు. ఈ క్రమంలోనే కొమ్రంభీం జయంతి, వర్ధంతిలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని చెప్పారు. మాతండా... మారాజ్యం నినాదాన్ని సీఎం కేసిఆర్ సాకారాం చేశారని పేర్కొన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాలన్న డిమాండ్‌ను సీఎం కేసిఆర్ పరిష్కరించారని తెలిపారు. పాలనలో గిరిజనులను భాగస్వాములను చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని, కొమ్రం భీం జయంతిని పురస్కరించుకొని గిరిజన పురోభివృద్ధికి పాటుపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, శనిగరపు రజినీ నవీన్, మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్, కోఆప్షన్ సభ్యులు ఎండి. షబ్బీర్‌అలీ, డైరెక్టర్లు పంచగిరి శ్రీనివాస్, చెరిపల్లి సునిత, శంకర్, నక్క చిరంజీవి, బొచ్చు వెంకటేష్, బొచ్చు జెమినీ, బొచ్చు జేపి, రాజారమేష్, దుప్పటి సుజయ్ రానా, ఎండి.బియాబాని, సాజిద్, మున్నా బదర్‌బాయ్, పోషనపెల్లి నాగరాజు, ఏరుకొండ అవినాశ్, బండి వెంకటేష్, చెరపెల్లి రాజేందర్, సిలువేరు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

### – ఏసీపీ జూపల్లి శివరామయ్య



పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రౌడీ షీటర్లు సత్రృవర్తన కలిగి ఉండాలని చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలలో పాల్గొంటే పీడీ యాక్టు నమోదు చేస్తామని పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య హెచ్చరించారు. శనివారం పరకాల, నడికూడ మండలంలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీషీట్ నమోదు చేయడం వల్ల జీవితంతో పాటు సమాజంలోని విలువ కోల్పోవడం జరుగుతుందని వారి మీద ఆధారపడి జీవించే భార్య పిల్లలు రోడ్డు పాలవుతారని సత్రృవర్తన కలిగి ఉండాలని ఎలాంటి తగాదాలకు గొడవలకు తల దూర్చొద్దని, భూతగాదాలు సెటిల్మెంట్ చేయొద్దని, లా అండ్ ఆర్డర్ సమస్యలు తీసుకురావద్దని సూచించారు. మంచి క్రమశిక్షణతో కలిగి ఉండాలని భవిష్యత్తులో మంచి ప్రవర్తన కలిగి వ్యక్తులపై రౌడీ షీటర్లను తొలగించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి నేరస్తుడిపై పటిష్ట నిఘా నిరంతరం ఉంటుందని, చట్టవ్యతిరేకమై కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన వారిపై తక్షణ చర్యలు ఉంటాయని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. పరాకలను ప్రశాంతంగా ఉంచడమే తమ ధ్యేయమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలను ఉపేక్షించబోనని తెలిపారు. ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగిచాలనే చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. మీ ప్రాంతాలలో ఏదైనా అల్లర్లు, జరిగేతే వెంటనే సదరు సమాచారాన్ని పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ పుల్యాల కిషన్, ఎస్ఐ ప్రశాంత్‌బాబు, శివకృష్ణ, హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం

### పరకాల సిఐ పుల్యాల కిషన్



పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

దేశ రక్షణ, ప్రజల శాంతి భద్రతల కోసం అహర్నిషలు శ్రమిస్తూ విధి నిర్వాహణలో ప్రాణాలర్పించి అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని సిఐ పుల్యాల కిషన్ అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ దేశ రక్షణ, ప్రజల శాంతి భద్రతలను కాపాడేందుకు విధి నిర్వాహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం అన్నారు. పోలీసులపై నక్సలైట్లు, ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో అమరులైన పోలీసుల సేవలు ఎనలేనివని కొనియాడారు. దేశరక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల కోసం, సంరక్షణఖు పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా ముందుంటుందని ఆయన తెలిపారు. అమరవీరులైన పోలీసుల జ్ఞాపకాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి 30 వరకు పోలీసు సంస్కరణ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రశాంత్‌బాబు, శివకృష్ణ, హరికృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో రోల్ ప్లే పోటీలు

రాయపర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో కేజీబీవీలో రోల్‌ప్లే పోటీలు నిర్వహించారు. 9వ తరగతికి చెందిన ఏ.సంగీత, జీ.భవాని, జె.అనూష, బి. అక్షిత, బి.బాలశ్రీ, జీ.ప్రవళిక, జీ. ప్రత్యూష, జీ.కళ్యాణి, వ్యక్తిగత సంరక్షణ అనే అంశంపై పాత్రపోషణ ప్రదర్శించి జిల్లా ప్రథమ బహుమతి 1500 గెలుపొందడం జరిగింది. వీరిని రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనుటకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీలను గైడ్ టీచర్ బీ.ప్రమీళ, పాఠశాల



ఎస్వో బీ.కవిత, పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బుర్ర కవిత, ఉపాధ్యాయులు బీ.లక్ష్మికాంత, బీ.స్వరూప, బి.శైలజ, యు, సంధ్యారాణి, జి.విజయ, డి.జోష్ణ, టి.కనకలక్ష్మి, బి.వనిత, బి.పద్మ, జీ.జ్యోతి పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## క్రీడాకారుల కోసం ఉద్యోగాలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

క్రీడాకారులను ప్రోత్సహించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం హన్మకొండ జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ములుగు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెజోనెన్స్ తెలంగాణ 8వ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ను పోలీస్ కమీషనర్ డా.తరుణ్‌జోషి ఆధ్వర్యంలో విప్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా హన్మకొండ జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. క్రీడాకారుల కమిటీ ఉద్యోగుల కల్పనలోనూ, ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పని చేస్తుందన్నారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తరుణంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడలు, ఇక్కడ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి నెల ఏదో ఒక క్రీడా కార్యక్రమం ఏర్పాటు చేసి, నన్ను ఆహ్మానించి పండుగ వాతావరణంలా జిల్లా యంత్రాంగం అందరూ కలిసి క్రీడాకారులను అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నందుకు వారిని అభినందించారు.



వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి వారు పరేడ్ చేయగా వారిని పలకరించి పరిచయం చేసుకున్నారు. తన నెలసరి జీతం ఒక లక్ష 16వేల రూపాయలను అథ్లెట్ కిట్స్ కోసం ఇస్తానని అన్నారు. అనేక క్రీడలను ప్రోత్సహించే విధంగా క్రీడా ప్రాంగణాలను తయారు చేస్తున్న ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, హనుమకొండ జిల్లా అథ్లెటిక్ అధ్యక్షుడు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కుమార్, స్పోర్ట్స్ మీట్ కన్వీనర్ ఐలి చంద్రమోహన్‌గౌడ్, వివిధ విభాగాల కోచ్‌లు వెంకటేశ్వరెడ్డి, యుగేందర్‌రెడ్డి, పవన్, కుమార్, కైలాస్‌యాదవ్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి ఎన్నికలపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులపై లేదు

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హన్మకొండ కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికలపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులపై లేదని డివైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అద్యక్షులు, సౌత్ మండల కార్యదర్శి నోముల కిషోర్ విమర్శించారు. శనివారం అంబేద్కర్ సెంటర్లో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా వైర్ ఇన్ మై జాబ్ మోడి అనే నినాదంతో హన్మకొండ జిల్లా కమిటీ నాయకులు ఎన్నాము వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోది నేడు మాటమార్చారన్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను





కార్పొరేట్ శక్తులకు ముట్టజెప్పి నిరుద్యోగులతో చలగాటం ఆడుతున్నారన్నారు. దేశంలో రాష్ట్రంలో ఎంపి, ఎమ్మెల్యేల సీట్లు ఖాళీ అయితే నెల గడవక ముందే ఎన్నికలు గుర్తుకొస్తాయి కానీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మాత్రం గుర్తుకువచ్చే పరిస్థితి బిజెపి ప్రభుత్వానికి లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోతె సతీష్, దాసరి నరేష్, సతీష్, వినయ్, శివాని, శ్రావణి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి 19 దరఖాస్తులు

## - జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం రోజున దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమానికి పందొమ్మిది దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. వీటిలో బ్యాటరీ సైకిల్స్ కోసం నాలుగు, వీల్ చైర్స్ కోసం ఐదు, వ్యక్తిగత లోన్‌ల కోసం ఏడు, సదరం సర్టిఫికెట్‌ల కోసం మూడు దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.వాసుచంద్ర, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత, జిల్లా సర్వైలెన్స్ అధికారి డా.వాణిశ్రీ, డీవీఏహెచ్‌వో డా.కే.వి.నారాయణ, సీడీపీవో కే.మధురిమ, వ్యవసాయ శాఖ అధికారి మాధవి, ఆర్అండ్‌బీ అధికారి రవీందర్, మెప్మా డీఎంసి రజిత, రాణి, అదనపు డీఆర్డీవో రవి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఎంసిపిఐ పార్టీని భలోపేతం చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేసే విధంగా విధంగా నిరంతరం పాటుపడాలని డివిజన్ కార్యదర్శి మహ మ్మద్ రాజాసాహెబ్ అన్నారు. మండలంఓలని తిమ్మంపేట గ్రామంలో శనివారం ఓంకార్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ ఆశయ సాధన కోసం నిరంతరం అహర్నిషలు కృషి చేయాలన్నారు. భూమి, భుక్తి నిరుపేదల కోసం అహర్నిషలు పోరాటాలు చేశారన్నారు. బూర్జువ ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల కోసం పోరాటాలు చేశారన్నారు. భారత రాజ్యాంగ ప్రాధాన్యతను ప్రజాస్వామ్య హక్కులు, విధుల గురించి అవగాహన కల్పించేవారన్నారు. ఎంసిపిఐయు పార్టీకి పూర్వ వైభవం వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి కొమురయ్య, సుదర్శన్‌రెడ్డి, ఎలకంటి చిన్న ఎల్లయ్య, నాగెల్లి భాస్కర్, కౌసల్య, కృష్ణవేణి, దండు చిన్న సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 8మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు22, ప్రభాతవార్త:

కాకతీయ యూనివర్శిటి పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 8మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఖమ్మంలోని పీజీ కాలేజీలో ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తూ పట్టుబడ్డారని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.





# కేయూలో తైక్వాండో పోటీలుప్రారంభం



ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22, ప్రభాతవార్త:

ఇంటర్ కాలేజియేట్ తైక్వాండ్ పోటీలను విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శిని డాక్టర్ టి.సవితా జ్యోత్స్నా ప్రారంభించారు. 30మంది పాల్గొన్న ఈ పోటీలోల విజేతలు గురునానక్ దేవ్ యూనివర్శిటీ, అమృతసర్‌లో జరిగే ఇంటర్ యూనివర్శిటీ పోటీలో విశ్వవిద్యాలయం తరుపున పాల్గొంటారు. వీరిలో మైదం సుజిత్(వాగ్దేవి డిగ్రీ, పీజీకాలేజీ-మంచిర్యాల), కొట్టె శశిప్రీతం( మంచిరియాల్ విద్యానికేతన్), బానోత్ దేవేందర్ (కేడీసీ హన్మకొండ), గుగులోతు గణేష్(యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ హన్మకొండ), కార్యక్రమంలో బొల్లికుంట వాగ్దేవికాలేజీ వ్యాయామ అధ్యాపకుడు దేవేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాటస్టిక్స్ బోర్డ్ ఆఫ్ చైర్‌పర్సన్‌గా డాక్టర్ శ్రీనివాస్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22, ప్రభాతవార్త:

విశ్వవిద్యాలయ స్టాటిస్టిక్స్ విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా స్టాటిస్టిక్స్ విభాగాధిపతి డాక్టర్ జె.శ్రీనివాస్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ జి .శ్రీనివాస్ స్టాటిస్టిక్స్ విభా గంలో ఒప్పంద అధ్యా పకులుగా పనిచే స్తున్నారు. పలువురుఅధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ శ్రీనివాస్‌ను అభినందించారు.

# కేయూ నూతన హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ భానుప్రకాష్‌కు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు22, ప్రభాతవార్త:

తెలంగాణ హైకోర్టులోని కాకతీయ విశ్వవిద్యాలయ నూతన స్టాండింగ్



కౌన్సిల్ ప్రయఖరావు భానుప్రకాష్ వైస్‌ఛాన్సలర్ ఆచార్యతాటికొండ రమేష్‌ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఇరువురు వివిధ అంశ్యాలపై చర్చించారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఇతర ముఖ్య అధికారులను పరిచయం చేశారు. జ్ఞాపిక, శాలువాతో వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి సన్మానించారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ప్రయఖరావు భానుప్రకాష్‌ను అభినందించారు.

# వరంగల్‌లో ఆదర్శ రైతుల సభ

నెక్కొండ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

విత్తన రంగంలో అగ్రగామిగా నిలుస్తున్న యూపీఎస్ అడ్వాంటా కంపెనీ ఆదర్శ రైతుల సభను నిర్వహించారు. ఈ సభకు అండ్వాంటా సీడ్స్ వాడి అధిక దిగుబడులు పొందిన రైతులను ఆహ్వానించడం జరిగింది. అలాగే వాళ్ళని ప్రోత్సహించడం కోసం అడ్వాంటా కంపెనీ వారి కొత్త హైబ్రీడ్ మొక్కజొన్న, ప్యాకెట్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్వాంటా తెలంగాణ ఆర్ఎస్ఎం శ్రీనివాస్‌రెడ్డి, మాట్లాడుతూ కంపెనీ ప్రపంచలో 66 దేశాలలో విస్తరించి తమ మేలైన అధిక దిగుబడులను ఇచ్చే హైబ్రీడ్‌లను రైతులకు అందజేస్తుందన్నారు. అనుభవమున్న శాస్త్రవేత్తల పరిశోధనలో ప్రపంచంలో అగ్రగామిగా వుందన్నారు. పీపీసీ 741, మొక్కజొన్న 40 నుండి 45 కి ంటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎం ఫణికుమార్, ఎండివో వినయ్, మునీందర్, రమేష్, సురేష్, 80మందికి పైగా రైతులు పాల్గొన్నారు.




## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



**నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మండలంలోని గోవిందాపూర్ ఎంపిటిసి సపావట్ దేవునాయక్ పేర్కొన్నారు. శనివారం మూడుచెక్కలపల్లి గ్రామంలో షుగర్, బీపీ వ్యాది గ్రస్తులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వం అందించే బీపీషుగర్ మాత్రల కిట్‌ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిటిసి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన తల్లులకు కేసిఆర్ కిట్‌లు, అదేవిధంగా బీపీ షుగర్ వ్యాది గ్రస్తులకు వాటికి సంబందించిన కిట్టు అందజేసే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం అందరికి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తుండటం జరుగుతుందన్నారు. అనంతరం కిట్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌సి చైర్మన్ శ్రీనునాయక్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు, వెంకన్న, హుస్సేన్, బోజ్యా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హబీబ్ మరణం పార్టీకి తీరని లోటు



**నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

సీపీఎం పార్టీ సీనియర్ సభ్యుడు ఎండి.హబీబ్ అకాల మరణం పార్టీకి తీరని నష్టమని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కడియాల మనోహర్ పేర్కొన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ సీపీఎం పార్టీ సభ్యుడు ఎండి.హబీబ్(40) ప్రజా సమస్యల కోసం అనునిత్యం పోరాటం చేసిన వ్యక్తుల్లో ఒకడని ఆయన అకాల మరణం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఆయన మృతిచెందడంతో ఆ మృతుని సమాది ముందు సీపీఎం నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కడియాల వీరాచారి, బొడిగె సమ్మయ్య, క్రాంతికుమార్, రమేష్, రవి, నాగేశ్వర్‌రావు, నెహ్రు, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్టేషన్‌లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం

**చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

చెన్నారావుపేట పోలీస్టేషన్‌లో శనివారం ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఐ తోట మహేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోలీస్టేషన్‌లో సిబ్బంది పనితీరు ఆయుదాల ఉపయోగం వంటి అంశాలపైన అవగాహన కల్పించారు. అలాగే శాంతిభద్రతలు కాపడటంలో పోలీసుల పాత్ర వంటి అనేక అంశాలను వారికి వివరించారు. కాగా ఓపెన్ హౌజ్ ఈ నెల 27 వరకు నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఉపాధ్యాయులు, చెన్నారావుపేట ప్రభుత్వ, కస్తూర్భాగాంధీ గురుకులం విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా కొమురం భీమ్ జయంతి



**నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

పట్టణంలోంని టీటీడబ్ల్యూఆర్‌జెసి బాయ్స్ గురుకుల పాఠశాలలో కొమురం భీమ్ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గురుకుల ప్రిన్సిపాల్ మాలోతు సంగీత్ సాగర్‌నాయక్, ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ కొమురం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గోరిల్లా శైలిలో పోరాడాడు. అడవిని జీవన ఉపాధిగా చేసుకొని అన్ని రకాల నిజాం అధికారులకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు. నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకొని వచ్చి పశువుల కాపర్లపై విధించిన సుంకాన్ని వ్యతిరేకంగా, తమ భూమి తమదే అధికారం అని జెల్ జంగల్ జమీన్ నినాదంతో ఉద్యమించి వీర మరణం పొందిన గొప్ప స్వాతంత్ర్య సమయోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.వీరన్న, వెంకన్న, రాజు, త్రివేణి, సుజాత, బేబి, సంతోష్, సదానందం, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీలపై పాలకుల కుట్ర

**నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

వ్యవసాయ సబ్సిడీలు ఎత్తి వేసేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నారని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ (ఏఐకెఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుల విధానాల్లో భాగంగా పెరిగిన పంటల ఉత్పత్తి ఖర్చులతో అధిక వర్షాలతో రైతాంగం పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని ప్రతి రోజు ఏదో ఒక చోట ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్(ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 25 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పంటలు సందర్శనలు జరిపి రైతాంగ సమస్యలపై స్థానిక వ్యవసాయ శాఖ ఏవోలకు 28, 29 తేదిల్లో జెడ్పీలకు ఉన్నతాధికారులకు 31వ తేదిన వినతిపత్రాలు ఇచ్చి ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగతి సాంబయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య, రాష్ట్ర నాయకులు సుధీర్, మానయ్య సింగతి మల్లికార్జున్ నాగెల్లి కొమురయ్య, వరికెల కిషన్, అంజయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోతకాల పర్వదిన వేడుకలు



**చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో కోతకాల పండుగ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు దక్షిణ ఇండియా సంఘం కరీంనగర్ అధ్యక్ష మండల బిషప్, డిప్యూటి మోడరేటర్ డాక్టర్ ప్రే రూబెన్ మార్క్ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. దేవుడు చేసిన మేలులను బట్టి కృతజ్ఞత కలిగి ఉండాలన్నారు. ఈ పండుగ వేడుకలో మినిస్ట్రీయల్ సెక్రటరి రెవ.కనకరత్నం, డయసిస్ ట్రెజరర్ కే.వి.కెనడి, మినిస్ట్రియల్ కన్వీనర్ రెవ, ఈపాల్, గ్రూప్ చైర్‌పర్సన్ రెవ.సుప్రియ, పాస్టరేట్ చైర్మన్‌లు రెవ ఈ సహోదర్, రెవ తిమోతి, రెవ ఈపి ప్రసాద్, రెవ.దయాకర్, వరంగల్ గ్రూప్ సెక్రటరి ఆకుల అశోక్‌గౌడ్, పరకాల గ్రూప్ సెక్రటరీ జాన్సన్, డీకెన్ దీపక్ కుమారస్వామి, ఇమ్మానుయేల్, ప్రిన్సిప్, పాస్ట్రేట్ సెక్రటరి గోపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ బండారి బిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజెలిజం సెక్రటరి గట్ల రవీందర్, గట్ట హానోక్, శెంకేశి రంజిత్, రమేష్, శ్రీనివాస్, అనిల్, అరుణ్, గౌతమ్, అభిలాష్, ప్రణయ్, ప్రణవ్ పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాల యజమానులు జాగ్రత్తలు పాటించాలి



**నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

దీపావళి పండుగ సందర్భంగా పట్టణంలోని అంగడి మైదానంలో టపాసుల దుకాణాలు నిర్వహించే యజమానులు తగిన జాగ్రత్తలు పాటించాలని స్థానిక ఏసిపి సంపత్‌రావు తెలిపారు. శనివారం స్థానిక దుకాణ సముదాయ స్థలంలో నిర్వాహకులచే సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ దుకాణాదారులు టపాసులు పేలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని దుకాణాల పక్కన ఇసుక డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని రాత్రి వేళల్లో కాపాల దారులను నియమించాలన్నారు. క్రయ విక్రయాలు కొనసాగించే సమయంలో కొనుగోలు దారులతో మర్యాదపాటించాలని తెలిపారు. ఆయన పాటు సిఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐ రవీందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, దుకాణ యజమానులు, ఏరుకొండ రవి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరులకు ఘన నివాళి




**నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం ఆధ్వర్యంలో భారీ కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసు అమరవీరులకు జవహార్లు అర్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పోలీసుల విధులను వారి త్యాగ నిరతులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, యువత, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడికి జెడ్పీఫ్లోర్‌లీడర్ పరామర్శ



**చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని లింగాపురం గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తప్పెట రాజేందర్‌ను జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న శనివారం పరామర్శించారు. ఇటీవల రాజేందర్ తండ్రి సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పీఫ్లోర్‌లీడర్ గ్రామానికి చేరుకొని ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అలాగే ఉప్పరపల్లి గ్రామంలో అందె లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట టిఆర్ఎస్ మండల కన్వీనర్ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, రామ్‌రెడ్డి, నామిళ్ళ సురేష , రాజులపాటి ఉమా అశోక్, పసునూటి రమేష్, మేరుగు యాకయ్య, శ్రీను, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయుటిఎస్ ఆధ్వర్యంలో కొమురంభీం జయంతి వేడుకలు

### ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమంచిన భీం
### జల్,జంగిల్,జమీన్ కోసం పోరాడిన యోధుడు
### పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి

*ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :*
కొమురం భీం జయంతి వేడుకలను పీఆర్టీయుటిఎస్ ఆధ ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించిన వీరుడు కొమురం భీం అని అన్నారు. జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడిన మహోన్నత గిరిజన బిడ్డని ఆయన తెలిపారు. ఆదివాసీలలో ఆత్మాభిమానాన్ని నింపిన ఆదివాసీ ముద్దు బిడ్డ అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కొమురం భీం స్ఫూర్తితో ముందుకు పోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ భవనమును కేటాయించడం స్వాగతించదగ్గ పరిణామమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి సామల పట్టాభి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి, మాలకొండా రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు కంచు ప్రభాకర్, ప్రధానకార్యదర్శి పిట్టల మల్లయ్య, గోవిందరావుపేట అధ్యక్షులు కణతల నాగేశ్వర్ రావు, వెంకటాపూర్ అధ్యక్షులు కోకిల శ్రీరంగం, వాజేడు మండల అధ్యక్షులు బానోతు బాలాజీ, నకిరెడ్డి మహెందర్ రెడ్డి, ప్రమీల మేడం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. విజయమ్మ, ఉపాధ్యాయ బృందం రాష్ట్ర అధ్యక్షులు






## వ్యవసాయ మార్కెట్‌కు మూడురోజులు సెలవు

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త:*
దీపావళి పండుగను పురస్కరించుకుని జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు మూడురోజులు సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాధారణ సెలవు, సోమవారం దీపావళి, మంగళవారం అమావాస్య సందర్భంగా సెలవులు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కావున రైతు సోదరులు ఈ విషయాన్ని గమనించి బుధవారం మార్కెట్ యార్డుకు తమ సరుకులు తీసుకుని రావాలని ఆయన కోరారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన ఆశ్రమపాఠశాల విద్యార్థినీలు

*గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:*
గిరిజన శాఖ ఆద్వర్యంలో ఇటివల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీఢాపోటీలలో మండల కేంద్రానికి చెందిన గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు పాల్గొని ప్రతిభ చాటారని శనివారం స్థానిక ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు



బి.కోటేశ్వరి తెలిపారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు ఐటిడిఏ ఏటూరు నాగారం పరిధిలోని గార్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన జి.గాంధిశ్రీ విద్యార్థినీ అండర్-17 కబడ్డిపోటీలో మంచి ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి, అండర్-14 కబడ్డిపోటీల్లో బి.సింధు, జి.పూజిత, అథ్లెటిక్స్ 800 మీటర్ల విభాగంలో వి.దివ్యశ్రీ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి షీల్డ్, మోడల్స్ సాధించడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీఢలలో మంచి ప్రతిభ కనబర్చడం అభినందించదగ్గ విషయమన్నారు. దివ్యశ్రీ అథ్లెటిక్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడమే కాక 33జిల్లాల నుండి పాల్గొనగా గార్ల ఆశ్రమపాఠశాల నుండి పూజిత ఉత్తమ క్రీఢాకారినిగా ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇదేస్ఫూర్తితో భవిష్యత్‌లో చదువులలో, క్రీఢలలో ఉత్తమ స్థాయికి చేరుకోవాలని కోరారు. అనంతరం క్రీఢలలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పాఠశాల పేరును నిలపడానికి విద్యార్థినీల కృషి ఆస్థాయికి తీసుకరావడానికి కృషి చేసిన పిఈటి ఉపాద్యాయులను, విద్యార్థినీలను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు తులసిదాస్, శ్రీనివాసరావు, ఎల్లయ్య, రుక్కి, చంద్రసింగ్, లక్ష్మీదేవి, అలివేలు, అనురాధ, విద్యార్థులు, తదితరులున్నారు.

## బోదకాలు, నులిపురుగుల మందుల పంపిణీ

*కురవి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*
ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ప్రజలు అనారోగ్య బారిన పడకుండా బోదకాలు, నులిపురుగుల మందులను శనివారం మండల కేంద్రంలో తహశీల్దారు ఇమ్మాన్యుయల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అందించే మందులను క్రమం తప్పకుండా వాడి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరస్వతి, వైద్యాధికారులు, ఏఎన్ఎం నసీమ, ఆశా కార్యకర్తలు మరియా, వినోద, కాళేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# అహర్నిశలు ... పోలీసుల సేవలు ..!!

### -ఏజెన్సీ ప్రజలు సులువుగా ప్రయాణించే విదంగా రవాణా సౌకర్యం
### -పసరా -తాడ్వాయి మధ్యలో రోడ్డు మార్గం మెరుగుపరిచెను
### -దిగబడిన ఇసుక లారీలను మిషన్‌లతో బయటకు తీసెను
### -రాత్రింపగళ్ళు సేవలందించి మరమ్మత్తు పనులను చేయించెను
### -ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టెను
### -తహసిల్దార్, పసరా సీ.ఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు కృషి అభినందనీయం

*తాడ్వాయి, ప్రభాతవార్త :*
ఏజెన్సీ గ్రామాల ప్రజలు ప్రశాంతంగా ప్రయాణించుటకు అధికారులు తహసిల్దార్, ములకనూరి శ్రీనివాస్, పసరా సీ.ఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, విస్తృతంగా అహర్నిశలు సేవలందించారు. తాడ్వాయి సమీపంలోని మొండ్యాలతోగు వద్ద ఇసుక లారీలు దిగబడుతున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా దిగబడిన ఇసుక లారీలను మిషన్‌ల సహాయంతో బయటకు తీశారు. ఓవర్‌లోడ్‌తో ఇసుక లారీలు అధికంగా వెళ్ళడంతో కొండపర్తి, జలగలంఛ, మొండ్యాలతోగు వద్ద ఏర్పడిన గుంతల్లో దిగబడకుండా మొరంపనులు చేపడుతున్నారు. హైవే రోడ్డు అయినందున ఇసుక లారీలతో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా గుంతల్లో మోరం పోయించి తాత్కాలిక మరమ్మత్తు పనులను చేపడుతున్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు ఇటు పోలీసు అధికారులు, అటు తహసిల్దార్ నిత్యం సేవలను అందిస్తున్నారు. పసరా - తాడ్వాయి మధ్యలో రోడ్డుపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడితే తాడ్వాయి క్రాస్ నుండి మేడారం మీదుగా వాహనాలను మళ్ళించి వాహనాల రాకపోకలను సాగిస్తున్నారు. ఇందుకోసం అహర్నిశలు సేవలందించి చర్యలను చేపడుతున్నారు. పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, నిత్యం సేవలందిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా సులభంగా ప్రయాణించే విధంగా దోహదపడుతున్నారు. దీంతో హైవేరోడ్డుపై ప్రయాణికులు సులభంగా ప్రయాణించే విధంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ





ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నారు. వీరి సేవలను ప్రయాణికులు, పలు గ్రామాల ప్రజాప్రతినిదులు అభినందిస్తున్నారు. ప్రయాణికుల వెన్నంటి ఉంటూ పాటు పడుతున్నారు. నిత్యకృత్యంగా ప్రతి రోజు ఇసుక లారీల వల్ల ఆటంకాలు ఏర్పడుతున్నప్పటికి పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు దోహదపడడం పలు గ్రామాల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## భారత్ జోడో యాత్ర విజయవంతం చేయండి

*జనగామ టౌన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:*
రాహుల్‌గాంధీ చేపడుతునన భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని యూత్‌కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 3570కిలోమీటర్ల పాదయాత్ర చేపడుతున్న మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్‌గాంధీ కాంగ్రెస్‌పార్టీని, దేశంలో జరుగుతున్న అనేక అంశాలను దృష్టిలో పెట్టుకుని దేశ ప్రజలకు న్యాయం జరగాలని ఈనెల 23నుంచి తెలంగాణ రాష్ట్రంలో చివరలో ఉన్న కృష్ణమండలం మక్తల్ గ్రామం నుంచి పాదయాత్ర మొదలు పెడుతున్న సందర్భంగా జనగామ జిల్లాలో ఉన్న యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.



# అర్హత ఉన్నా అందని ఆసరా పెన్షన్

## ఆసరా పెన్షన్ అందని ద్రాక్షేనా..!

## పెన్షన్ రాకపోవడంతో ఆవేదన చెందుతున్న బాదితులు

**నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసరా పెన్షన్ అర్హత ఉన్నా అందని ద్రాక్షలా మారిందని పలువురు బాదితులు ఆందోళన చెందుతున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని పలు గ్రామాలలో చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆసరా పెన్షన్లు మరికొన్ని పెంచి మండలంలోని 1474 మందికి మంజూరి చేసింది. ఈ నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అర్హత ఉన్న 224 మందికి ఈ ఆసరా పెన్షన్ మంజూరి కావడంతో ఆ బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపిడివో కార్యాలయం వద్దకు వెళ్లి తమ సమస్యను మండల అభివృద్ధి అధికారికి తెలియజేశారు. గత రెండు సంవత్సరాల నుండి ఆసరా పెన్షన్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నప్పటికి అర్హత ఉండి పెన్షన్ మంజూరి కాకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని బాదితులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ పెన్షన్ మంజూరి విషయంలో ఎలాంటి రాజకీయాలు, ఫైరవీలకు తావివ్వకుండా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించినప్పటికి ఈ సమస్య రావడం పట్ల అధికారుల ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉండవచ్చని బాదితులు వాపోతున్నారు. ఏదేమైనప్పటికి కొత్తగా మంజూరి అయిన 1474 పెన్షన్‌లతో పాటు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని పెన్షన్ రాకుండా ఉన్న అర్హులైన పెన్షన్ దారులకు వెంటనే ప్రభుత్వం పెన ్షన్ మంజూరి చేసి ఆదుకోవాలని బాదితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**ఆన్‌లైన్ తప్పిదమే....**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేసిన పెన్షన్‌లలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు ఎక్కువ శాతం పెన్షన్ మంజూరి అయ్యాయని మరికొన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నప్పటికి ఆన్‌లైన్ తప్పిదం ద్వారా పెన్షన్‌లు మంజూరి కాలేదని స్థానిక ఎంపిడివో విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సమస్య నల్లబెల్లి మండలం ఒక్కటే కాదని రాష్ట్ర వ్యాప్తంగా ఇలాగానే ఉందని దీనిపై మరోమారు దరఖాస్తుల కోసం ఆన్‌లైన్ ప్రారంభం అయినప్పుడే ఈ సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందని దీనిపై సంబందిత డీఆర్‌డీఏ ఉన్నతాధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని ఎంపిడివో తెలిపారు.





# ఏజెన్సీలో మావోయిస్టుల ఉనికి లేదు

## తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్

**గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**
జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని, నక్సల్ ్సను తరిమి కొట్టడంలో పోలీస్‌శాఖ అన్ని విధాలుగా ముందంజలో ఉందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఆ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏజెన్సీ ప్రాంత అంతర్‌మండలాల క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని ఏపూరు గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణా ప్రాంతం నుండి నక్సలిజంను తరిమి కొట్టేందుకు అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పోలీసులు ప్రాణత్యాగం చేసారని, వారి స్పూర్తితోనే ఇప్పుడు కూడా పోలీసులు నక్సలైట్ కార్యకలాపాలను కనుమరుగు చేసేందుకు కృషి చేస్తున్నదన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుండగా అసాంఘిక శక్తులను ప్రోత్సహించాల్సిన అవసరమేముందని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రజలు కూడా అసాంఘిక కార్యకలాపాలను, మావోయిస్టులను ప్రోత్సహించవద్దన్నారు. ఏజెన్సీలో మావోయిస్టుల కదిలికలు ఉంటే తమకు ఎప్పటికప్పుడు సమాచారం అందుతుందని, వెంటనే చట్టపరంగా చర్యలు చేపడతామని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలులో మన రాష్ట్రం ముందంజలో ఉందని, దాని ద్వారానే పోలీసలు ప్రజలతో మమేకమవుతూ అనేక సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములవుతున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సైతం పోలీసు ఉన్నతాధికారులు ప్రజల్లోకి వెళ్లడమే ఇందుకు నిదర్శనమన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఏజెన్సీ ప్రాంత వాసుల్లో పోలీసులున్నారనే ధైర్యాన్ని కలిగించడం కోసమే జిల్లాలోని బయ్యారం, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలల్లో తొలుత మండల స్థాయి క్రీడలు నిర్వహించి ఏపూరులో సెమీ ఫైనల్స్, ఫైనల్స్ నిర్వహించడ జరిగిందన్నారు. క్రీడాకారులందరూ క్రీడాస్పూర్తితో ఆడారని, ఓటమితో నిరుత్సాహపడకుండా దానిని గెలుపుకు మార్గంగా ఎంచుకోవాలన్నారు. తొలుత వైఫల్యాల నుండే జీవిత పాఠాలను నేర్చుకుంటామని, ఆ తర్వాత విజయపథంలో నడుస్తామని అన్నారు. క్రీడల వల్ల



శారీరక ధారుఢ్యం లభిస్తుందని, సత్ప్రవర్తన ఏర్పడుతుందని, సమాజం పట్ల గౌరవం పెరుగుతుందని అన్నారు. క్రీడోత్సవాలలో పాల్గొన్న క్రీడాకారులను, కళాకారులను ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు. విజేతలకు ఈ సందర్భంగా షీల్డులు, నగదు ప్రోత్సాహకాలు అందజేసారు. ఏపూరు గ్రామాన్ని సందర్శించిన ఎస్పీకి బ్రాహ్మణపల్లి కెజిబివి విద్యార్థినులతో కలిసి పోలీసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని ఫైనల్స్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సదయ్య, సిఐలు యాసిన్, బాలాజీ, ఎస్‌ఐలు దిలీప్, నగేష్, ఉపేందర్, రమాదేవి, సర్పంచ్ మౌనిక దిలీప్‌నాయక్, ఉపసర్పంచ్ బయ్య మల్లేష్, వివిధ విద్యా సంస్థలకు చెందిన పిఇటిలు పాల్గొన్నారు. గూడూరుకు చెందిన మేర్గు రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా కెజిబివి, మట్వాడ గిరిజన ఆశ్రమపాఠశాలకు చెందిన విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి.

**కబడ్డీలో బయ్యారం...వాలీబాల్‌లో కొత్తగూడ:**
జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని ఏపూరు గ్రామంలో నిర్వహించిన ఏజెన్సీప్రాంత అంతర్ మండలాల స్థాయి క్రీడల్లో గూడూరు, కొత్తగూడ, గంగారం, బయ్యారం మండలాలకు చెందిన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ నాలుగు మండలాల నుండి వాలీబాల్‌లో నాలుగు టీంలు, కబడ్డీలో నాలుగు టీంలు ఫైనల్ ్సకు రాగా గెలుపు కోసం హోరాహోరీగా తలపడ్డారు. కబడ్డీలో బయ్యారం ప్రథమ, గంగారం ద్వితీయ స్థానాల్లో నిలవగా, వాలీబాల్‌లో కొత్తగూడ ప్రథమ, బయ్యారం ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు షీల్డులతో పాటు రూ.2016ల నగదు పారితోషికం అందజేసారు. రన్నర్ ్సకు షీల్డులతో పాటు రూ.1000చొప్పున నగదు అందజేసారు. బహుమతుల ప్రధానం తర్వాత సర్పంచ్ ఆధ్వర ్యంలో ఎస్పీ పవార్‌ను సన్మానించగా పోలీసుల ఆధ్వర్యంలో సర్పంచ్ మౌనికను సన్మానించారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన ఆశ్రమపాఠశాల విద్యార్థినీలు



**గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:**
గిరిజన శాఖ ఆద్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీఢాపోటీలలో మండల కేంద్రానికి చెందిన గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు పాల్గొని ప్రతిభ చాటారని శనివారం స్థానిక ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు బి.కోటేశ్వరి తెలిపారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు ఐటిడిఏ ఏటూరు నాగారం పరిధిలోని గార్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన జి.గాంధిశ్రీ విద్యార్థినీ అండర్–17 కబడ్డిపోటీలో మంచి ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి, అండర్–14 కబడ్డిపోటీల్లో బి.సింధు, జి.పూజిత, అథ్లెటిక్స్ 800 మీటర్ల విభాగంలో వి.దివ్యశ్రీ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి షీల్డ్, మోడల్స్ సాధించడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీఢలలో మంచి ప్రతిభ కనబర్చడం అభినందించదగ్గ విషయమన్నారు. దివ్యశ్రీ అథ్లెటిక్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడమే కాక 33జిల్లాల నుండి పాల్గొనగా గార్ల ఆశ్రమపాఠశాల నుండి పూజిత ఉత్తమ క్రీఢాకారినిగా ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇదేస్పూర్తితో భవిష్యత్‌లో చదువులలో, క్రీఢలలో ఉత్తమ స్థాయికి చేరుకోవాలని కోరారు. అనంతరం క్రీఢలలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పాఠశాల పేరును నిలపడానికి విద్యార్థినీల కృషి ఆస్థాయికి తీసుకరావడానికి కృషి చేసిన పిఈటి ఉపాద్యాయులను, విద్యార్థినీలను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు తులసిదాస్, శ్రీనివాసరావు, ఎల్లయ్య, రుక్కి, చంద్రసింగ్, లక్ష్మీదేవి, అలివేలు, అనురాధ, విద్యార్థులు, తదితరులున్నారు.

## తెలంగాణ క్రీడా ప్రాంగణాల

# స్థలాలను వెంటనే గుర్తించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**
తెలంగాణ క్రీడా ప్రాంగణాల స్థలాలను వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్‌లో అందిన క్లెయిమ్స్‌పై సత్వర పరిష్కార చర్యలు తీసుకొని అన్ని మాడ్యుల్స్‌కు సంబంధించిన నివేదికలు సమర్పించాలని, అదేవిధంగా పిఒబి, జిఎల్‌ఎం పెండింగ్ కేసులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. ఆర్‌ఓఎఫ్‌ఆర్‌కు సంబంధించి సర్వే ప్రక్రియను వేగవంతం చేసి గ్రామాల వారిగా పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, తహాశీల్దార్లు, అధికారులు, పాల్గొన్నారు.



# ఆయిల్‌ఫామ్ సాగును చేపట్టేందుకు రైతులు ముందుకు రావాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగుకు అవకాశాలు మెండుగా ఉన్నందున పంటను చేపట్టేందుకు రైతులు ముందుకు రావాలని జిల్లా ఉద్యాన వ్యవసాయ శాఖ అధికారులు కేఆర్.లత వినోద్‌కుమార్ కోరారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఉద్యానశాఖ కార్యాలయంలో ఉద్యానశాఖ వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా ఆయిల్‌ఫామ్ సాగు పంట విశిష్టతపై విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఉద్యానశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో జలవనరులు సమృద్ధిగా ఉన్నాయని తమశాఖ ద్వారా 18వేల ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టేందుకు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. జిల్లాలో గత సంవత్సరం నుంచి ఆయిల్‌ఫామ్ సాగును చేపట్టడం జరుగుతున్నదని, ఆయిల్‌ఫామ్‌ను జిల్లాలో మరింత విస్తరింపచేసేందుకు తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ సంస్థ ముందుకు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఆరువేల ఎకరాల్లో సాగు చేసేందుకు 11నెలల వయసుగల నాలుగు లక్షల మొక్కలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆయిల్‌ఫామ్ తోటల సాగు చేపట్టిన నాటినుంచి మొక్కలు కాపుదశ వచ్చేవరకు మూడుసంవత్సరాలు అంతర్‌పంటల ద్వారా లబ్ధిపొందుతూ ఆయిల్‌ఫామ్ తోటలను పెంచవచ్చునన్నారు. నాల్గవ సంవత్సరం నుంచి ఆయిల్‌ఫామ్ తోటలు కాపుదశకు వస్తాయని, ఐదు నుంచి ఆరు టన్నులు దిగుమతి వస్తుందని, ఐదవ సంవత్సరము నుంచి 10నుంచి 16టన్నుల దిగుబడి వస్తుందని తద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. మొక్క ఎదుగుదలలో 150నుంచి 200లీటర్ల నీరు అవసరం అవుతుందని మొక్క ఎదిగిన తరువాత సుమారు 300లీటర్ల వరకు నీరు అవసరం ఉంటుందన్నారు. ఎకరానికి లక్ష నుంచి లక్షన్నర వరకు ఆదాయం గడించవచ్చునని ఏడు సంవత్సరాల తరువాత సంవత్సరానికి మూడులక్షల వరకు ఆదాయం పొందవచ్చునన్నారు. ఇతర నూనెపంటల కన్నా పామాయిల్ పంటలో చీడపీడలు తక్కువగా ఉంటాయని దిగుబడి అధికంగా ఉంటుందన్నారు. దొంగల బెడద కోతుల బెడద ఉండదని తెలియచేశారు. కాలుష్యం కూడా ఉండదన్నారు. మొక్క కొమ్మలు ఆకులు విత్తనాలు ఎరువుగా ఉపయోగించుకోవచ్చునన్నారు. గత సంవత్సరం 426ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ పంటసాగు చేయగా 12.9లక్షల ఆదాయం పొందడం జరిగిందన్నారు. ప్రస్తుత సంవత్సరానికి ఆరువేల 46ఎకరాలను లక్ష్యంగా ఎంచుకుని 1178రైతులకు సంబంధించి ఆరువేల పది ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టడం జరిగిందన్నారు. డ్రిప్ ద్వారా మొక్కకు ఒకే తరహాలో నేరుగా నీటిసరఫరా అందించేందుకు అవకాశం ఉన్నందున సన్న చిన్నకారు రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్‌లో సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో మలబరి తోటలు పెంచేందుకు కూడా అవకాశాలు ఎక్కువగా ఉన్నందున రైతులు ఆసక్తి చూపాలన్నారు. ఎకరాకు 25వేలు షెడ్‌నిర్మాణానికి రెండులక్షలు అందచేస్తున్నందున రైతుల ఆలోచన చేయాలన్నారు. రైతులందరూ వరిపంట పైనే ఆధారపడి ఉన్నారని తద్వారా నష్టపోతున్నారని ఇకనైనా రైతులు గ్రహించి అధిక ఆదాయంతోపాటు స్థిర ఆదాయాన్నిచ్చే ఆయిల్‌ఫాం సాగుపై దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యానశాఖకు చేయూతగా వ్యవసాయ శాఖ అధికారులు కూడా పనిచేస్తారని తెలియచేశారు. ఉద్యానశాఖ వ్యవసాయ శాఖలు ఇకనుంచి సంయుక్తంగా రైతులకు సేవలందిస్తాయని అన్నారు. రైతులు ఒకేపంట వేసే మూస విధానాన్ని విడనాడాలని మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను చేపట్టి ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు.






# మీ త్యాగాలను మర్చిపోము మృతుడు కానిస్టేబుల్ తల్లి దండ్రులకు సత్కారం

## -ఏసీపీ శ్రీనివాస్

ఎల్కతుర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని సూరారం గ్రామంలో కీర్తి శేషులు ఎర్రబెల్లి కిషన్ రావు కానిస్టేబుల్‌గా 1983-84 బ్యాచ్‌కు చెందిన కిషన్ రావు బ్యాచ్ నెం. 785 కాగా కరీంనగర్‌లో విదులను నిర్వహిస్తున్న క్రమంలో భూపాలపల్లిలో నక్సలైట్లు అమర్చిన మందుపాతర పేల్చగా జీప్‌లున్న 7గురు ఏఆర్ కానిస్టేబుళ్ళు మృతి చెందిన విషయాన్ని కాజిపేట ఏసీపీ శ్రీనివాస్ స్థానిక సీఐ శ్రీనివాస్‌ఎస్సై పరమేష్ స్మరిస్తూ వారిలో మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి కిషన్ రావు బాంబ్ బ్లాస్టింగ్‌లో మృతి చెందిన విషయంలో భాగంగా ప్రతి ఏడు పోలీస్



అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారికి ఘనంగా ఫోటో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే కానిస్టేబుల్ తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి వారి సేవలను ఏసీపీ శ్రీనివాస్ సీఐ శ్రీనివాస్ ఎస్సై పరమేశ్వర్ ఆధ్వర్యంలో వారికి నివాళులర్పించారు. నివాళులర్పిస్తూ తల్లిదండ్రులను కొనియాడి వారి ఇంట్లోనే సంయుక్త భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్‌తో పాటు సీఐ శ్రీనివాస్ ఎస్సై పరమేష్ స్థానిక సర్పంచ్ కుర్రా సాంబమూర్తి గౌడ్ ఉపసర్పంచ్ సంకీర్తన ప్రహల్లాదరావు, ఏఎస్సై నరసింహారెడ్డి హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి కృష్ణమోహన్ శంకరయ్య వెంకన్న సోమేష్ ఉమెన్ పీసీలు స్వరూప, లక్ష్మీ తదితరులున్నారు.

# ధర్మసాగర్ పోలీస్టేషన్‌లో ఓపెన్ హౌజ్ నిర్వహించిన సీఐ

ధర్మసాగర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ధర్మ సాగర్ పోలీస్టేషన్‌లో సీఐ ఒంటేరు రమేష్ స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోలీసుల విధుల గురించి, పోలీస్టేషన్‌లో ఉండే ఆయుధాల పనితీరు, వివిధ రకాల డ్యూటీల గురించి స్టేషన్‌లో ఉండే రికార్డులపై విద్యార్థులకు అవగాహణ కల్పించారు. అదేవిధంగా విద్యార్థులు అడిగిన ప్రశన్నలకు సీఐ వివరంగా సమాధానం



చెప్పారు. అనంతరం సీఐ ఒంటేరు రమేష్ మాట్లాడుతూ పోలీసులు అంటే భయం పోగొట్టేందుకే ఈ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇంట్లో కానీ, విధుల్లో గానీ ఇబ్బంది కలిగిన, ఆకతాయిలు అమ్మాయిలను ఈవ్ టీజింగ్ చేసిన వెంటనే 100కు డయల్ చేయాలని, లేదా పోలీస్టేషన్‌కి రావాలని విధ్యార్థులకు సూచించారు. పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు పనుల్లో ఘర్షణ

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా నిర్వాసితునికి సిబ్బందికి అయిన ఘర్షణ పోలీసుల పిర్యాదు వరకు వెళ్ళింది. రోడ్డు వెడల్పు కోసం గ్రామ సర్పంచ్ గ్రామ సిబ్బందితో పనులు చేస్తున్న క్రమంలో నడికూడ బస్టాండ్ వద్ద యంసాని చంద్రమౌళి ఇంటి వద్ద పనులు చేస్తుండగా గ్రామ పంచాయతీ సిబ్బందికి ఇంటి యజమాని చంద్రమౌళికి ఘర్షణ జరిగింది. అనుమతులు లేకుండా పనులు చేస్తున్నందున ఘర్షణ జరిగినట్టు చంద్రమౌళి తెలిపారు. ఘర్షణ జరగడంతో గ్రామ సిబ్బంది పోలీసులకు పిర్యాదు చేశారు.

# పాఠశాల విద్యార్థులకు ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌజ్ ఏర్పాటు

ఎల్కతుర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఎల్కతుర్తి మండల కేంద్రంలో స్థానిక పోలీస్టేషన్‌లో కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌజ్ ఏర్పాటుచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైఫిల్ 99ఎం, పిస్తోల్,కార్బన్ మిస్సిన్ గన్, పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే సన్నిహిత రిజిస్టర్ రౌడీ షీట్స్ వివిధ రకాల రిజిస్ట్రర్‌లను విద్యార్థులకు చూపించారు స్థానిక సీఐ శ్రీనివాస్ ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో వారికి వివరించారు. ఏఎస్సై నరసింహారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, కృష్ణమోహన్, శంకరయ్య, సురేందర్, వెంకన్న, సోమేష్, ఉమెన్ పీసీలు స్వరూప లక్ష్మీ, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత బీపీ, షుగర్ మందుల కిట్లు పంపిణీ

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో షుగర్ బీపీ సంబంధిత కిట్స్ ఇవ్వడం జరిగింది. షుగర్, బీపీలతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ఈ మందుల కిట్స్ పంపిణీ చేస్తున్నట్లు 12వ డివిజన్ కార్పోరేటర్ కావటి కవిత రాజు యాదవ్ తెలిపారు. అలాగే వైద్యుల సూచన మేరకు సమయానుకూలంగా ఈ మందులు వాడి బీపీ షుగర్ నయం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి. భరత్ కుమార్ డాక్టర్ రవీందర్, కమ్యూనిటీ హెల్త్ సూపర్వైజర్ జన్ను కొర్నేల్, స్టాఫ్ నర్స్ డి. సరస్వతి ఎంఎన్‌ఓ కాలువల కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# నరకాసురవధ ఏర్పాట్లును పరిశీలించిన తూర్పు ఎమ్మెల్యే

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సుగుట్ట వద్ద రానున్న 23తేదిన సాయంత్రం జరిగే నరకాసురవధ కార్యక్రమానికి ఘనంగా ఏర్పాట్లు చేయాలని వరంగల్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అధికారులకు సూచించారు. శనివారం ఉదయం కార్పోరేటర్ మరుపల్లి రవి, పోలీస్ అధికారులు, మున్సిపాలిటీ ఇతర అధికారులతో కలిసి ఉర్సుగుట్ట వద్ద నరకాసుర వధ ఏర్పాట్లను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. దసరా ఉత్సవాలలాగే ఈ నరకాసురవధకు తగిన ఏర్పాట్లు ఘనంగా చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులు సృజనాత్మకత తో ఆలోచించి ఎదగాలి

## ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్

భీమదేవరపల్లి అక్టోబర్ 22ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆతోచించి గమ్యాల వైపు ఎదగాలని ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం రోజున ఎస్ ఆర్కె ప్రైవేటు పాఠశాలలో ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముల్కనూర్ ఎస్సై ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులు సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ వ్యక్తిత్వ విశ్వాసం పెంపొందించుకుని సృజనపకంగా ఆలోచిసూ_తభవిష్యత్తులో అభివృద్ధి చెందాలని విద్యార్థులకు తెలిపారు. కరికులం ద్వారా యాక్టివిటీస్ ని సందర్శించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు ఐశ్వర్య శ్వేత కవిత మానస స్రంవతి మాడుగుల స్రంవతి స్వాతి దీప్తి శ్రావణి రవళి తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఈఎన్‌టీ వైద్య శిబిరం

గీసుగొండ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

గీసుగొండ మండల పరిధిలోని చంద్రయ్య పల్లె గ్రామంలో శనివారం గ్రామపంచాయితీ కార్యాలయంలో వరంగల్ జిల్లా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్ర ప్రసాద్ సమక్షంలో ఉచిత శిభిరం నిర్వహించారు. ఇందులో చెవి, ముక్కు, గొంతు వినికిడి సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరాన్నుద్దేశించి, సర్పంచ్ స్రవంతి రుద్ర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా రోటరీ క్లబ్ సంస్థ ఈఎన్‌టీ వైద్యశిభిరం, ఏర్పాటు చేయడం, హర్షనీయమని రోటరీ క్లబ్ వారు చేపట్టిన వైద్యశిభిరంలో నిరుపేదలకు ఎంతో




ఉపయోగపడుతుందని సంస్థవారు ప్రతీ సారీ ఇలాంటి వైద్య శిభిరాలు మారుమూల గ్రామాల్లో సైతం నిర్వహించి నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చుతూ ప్రజల్లో మన్ననలు పొందాలని ఆమె అన్నారు. అనంతరం మా ఈఎన్‌టీ హస్పటల్ వైద్య బృందంచే పలురకాల పరీక్షలు, నిర్వహించి వారికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మా ఈఎన్‌టీ ప్రముఖ వైద్యులు డాక్టర్ ముర్తుజా, రోటరీ క్లబ్ ప్రతినిధులు నర్సింహరావు, కుమారస్వామి, సుధాకర్, రవీందర్ , వెంకటేశ్వర్లు, రమేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సంగీత, శంకర్ రావు, మందిపల్లి, ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు, కర్ణకంటి రామ్మూర్తి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## మునుగోడులో జనగామ తెరాస నాయకుల ప్రచారం

*జనగామ టౌన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గం నెవిళ్లగూడెం గ్రామంలో టీఆర్ఎస్‌పార్టీ



అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశాల మేరకు జనగామ టీఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్య క్రమంలో నెవిళ్లగూడెం గ్రామ ఇన్‌చార్జి అండ్ జనగామ టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు, టీఆర్ఎస్‌వీ రాష్ట్రనాయకులు నీల అశోక్‌యాదవ్, టీఆర్ఎస్ నాయకులు మిద్దెపాక లెనిన్, తుంగ సతీష్, నెవిళ్లగూడెం గ్రామ టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖోఖో క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

*జనగామ,అక్టోబరు 22, ప్రభాతవార్త:*

జనగామ జిల్లాకేంద్రంలో ఖోఖో క్రీడాకారులకు క్రీడా దుస్తులను ఎస్ఐ



శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. క్రీడా దుస్తులను బానోతు యాకన్న, జనగామ జిల్లా ఖోఖో అడక్ కమిటీ కన్వీనర్ పోగుల నరేందర్‌గౌడ్ అందించగా ఎస్ఐ శ్రీనివాస్ దుస్తులను క్రీడాకారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నర్మెట మండల కబడ్డీ అసోసియేసన్ అధ్యక్షులు మోహన్ నాయక్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు నేనావత్ సురేందర్, సీనియర్ ఖోఖో క్రీడాకారుడు రాజేష్, రాంసింగ్, కిరణ్, ప్రవీణ్, రమేష్, సంపత్, మోహన్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

## జఫర్‌గడ్ పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్‌హౌస్

*జఫర్‌గడ్, అక్టోబరు 22, ప్రభాతవార్త:*

అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని జఫర్‌గడ్ మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ బి.మాధవ్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులనుస్టేషన్‌కు తీసుకవచ్చి పోలీస్‌స్టేషన్‌లో ఎలా ఉంటుంది, పరిసరాలు ఎలా ఉంటాయి, తుపాకులు ఎలా ఉపయోగిస్తారో, రికార్డులు, కంప్యూటర్ కార్యకలాపాలు ఎలా జరుగుతాయో విద్యార్థులకు వివరించారు.



# శ్రమదోపిడికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి

*రఘునాథపల్లి,అక్టోబరు 22, ప్రభాతవార్త:*

కార్మికుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని సీఐటీయు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు పిలుపునిచ్చారు. శనివారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సీఐటీయు 8వ మండల మహాసభ పొదల నాగరాజ్ అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముందు సీఐటీయు జెండాను జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథులుగా రాపర్తిరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్దరంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29రకాల కార్మికచట్టాలను నాలుగు కోడ్లుగా తెచ్చి కార్మికులను కట్టుబానిసలుగా తయారుచేసే కుట్రలు చేస్తుందని విమర్శించారు. పెరుగతున్న ధరలకు అనుకూలంగా కార్మికవర్గానికి కనీస వేతనాలు లేక కనీసహక్కులు కూడా అమలు చేయడంలేదని, రోజుకు 178కనీస కూలీ ప్రకటించి దేశ ప్రజలను కార్మికవర్గాన్ని కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక 73జీవోల కాలపరిమితి ముగిసి ఏడుసంవత్సరాలు గడుస్తున్నా వాటిని సవరించిన పరిస్థితి లేదని వారితోపాటు కార్మికుల తమ హక్కులకోసం పోరాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంతృత్వంగా వ్యవహరిస్తు కార్మిక వర్గాన్ని మోసం చేస్తుందని విమర్శించారు. మహాసభలో సీఐటీయ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సుంచు విజేందర్, వ్యాకాస జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, రజకసంఘం జిల్లా అధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు, కడారి ఆంజనేయులు, బైరగోని బాలయ్య, వారాల రాజు, చాడ వెంకటయ్య, మద్దురి యాదగిరి, ఇంజ వెంకటస్వామి, మోహనరంగు, అంజయ్య, తురుగొండ ఎల్లస్వామి, దామెర రమేష్ పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న బ్యాగ్‌ను బాధితునికి అందచేసిన పోలీసులు

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త:*

రైలుదిగే ఆతృతలో రైలులో పోగొట్టుకున్న బ్యాగ్‌ను వెతికి పట్టుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసులు బాధితునికి అందచేశారు. పోలీసుల కథనం ప్రకారం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న శంకర్ అనే లుంగీల వ్యాపారి తన వ్యాపార నిమిత్తం శనివారం హైదరాబాద్ నుంచి కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలులో బువనగిరికి బయలుదేరాడు. భువనగిరిలో రైలుదిగే ఆతృతలో తన వెంట తెచ్చుకున్న మూడు బ్యాగులలో రెండు మాత్రమే తీసుకుని మూడవది రైలులోనే పోగొట్టుకున్నాడు. తేరుకన్న శంకర్ వెంటనే 100కు డయల్‌చేసి కంప్లెయింట్ ఇచ్చాడు. 100కు డయల్‌చేసిన బాధితుని ద్వారా వివరాలు సేకరించిన స్టేషన్‌ఘన్‌పూర్‌సీఐ రాఘవేందర్ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రావణ్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ ఆలీ, కానిస్టేబుల్ శాగంటి శ్రీనివాసులు రైల్వేస్టేషన్‌కు చేరుకున్న కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలులో బాధితుడు శంకర్ చెప్పిన బోగీలు బ్యాగ్‌ను వెతికి పట్టుకుని బాధితునికి అందచేశారు. బ్యాగులో బాధితునికి సంబంధించిన 5వేల నగదు, సర్టిఫికెట్లు ఉన్నాయని సీఐ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి తక్కువ వ్యవధిలోనే బ్యాగ్‌ను పట్టుకుని బాధితునికి అప్పగించిన ఎస్ఐ శ్రావణ్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ ఆలీ, కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను సీఐ రాఘవేందర్ అభినందించారు.



## సమాజంలో శాంతియుత జీవనం గడపాలి

### - డీసీపీ సీతారాం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ముస్లింలు నీతి నిజాయితీతో సమాజంలో గౌరవప్రదంగా ఉంటూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా శాంతియుత జీవనం గడపాలని మహ్మద్ ప్రవక్త సూచించిన దానిపై ఆచరించాలని డీసీపీ సీతారాం అన్నారు. మూమిన్ యూత్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఏక్ నాగ్నిలో మహ్మద్ ప్రవక్త జన్మించిన నెల సందర్భంగా నాతియ ముషాయిరా నిర్వహించారు. ఈసభకు రహ్మాన్ బీఈడీ కాలేజీ సెక్రటరీ ముజిబుర్ రహ్మాన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డీసీపీ సీతారాం హాజరై మాట్లాడుతూ ముస్లింలు నీతి నిజాయితీతో సమాజంలో గౌరవప్రదంగా ఉంటూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా శాంతియుత జీవనం గడపాలని మహ్మద్ ప్రవక్త సూచించిన దానిపై ఆచరించాలని తెలిపారు. తాను జనగామ వచ్చినప్పటి నుంచి ఇక్కడి ముస్లింలు హిందూవులు కలిసిమెలిసి అన్ని పండుగలు మంచిగా జరుపుకుంటున్నారని, ఐక్యతగా ఉండడం చూసి చాలా గర్విస్తున్నానని అన్నారు. ముఫ్తీ మౌలానా మహ్మద్‌జకరియా సాహెబ్ వరంగల్‌నుంచి వచ్చి తమ ఎంతో విలువైన సందేశం మహ్మద్ ప్రవక్తపై ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లిం డెవలప్‌మెంట్ కమిటీ జనగామ జిల్లా అధ్యక్షుడు జమాల్‌షరీఫ్, జనగామ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, మౌలానా అబ్దుల్ హఫీజ్, జమాతే ఇస్లామి హింద్‌జనగామ శాఖ అధ్యక్షులు ఖలీద్ సయిద్, మౌలానా ఫసియల్ ఇస్లాం, మహ్మద్ బషీర్, మహ్మద్ అన్వర్, మహ్మద్ అత్తర్, షబాబ్ అధ్యక్షుడు అన్వర్, మహ్మద్ ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.




## బిల్డింగ్‌వర్కర్స్ యూనియన్ మహాసభను జయప్రదం చేయండి

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త:*

జనగామ జిల్లాకేంద్రంలోని పూసల భవనంలో నేడు జరిగే భవన నిర్మాణ కార్మికుల జిల్లా ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడెం, సముద్రాల గ్రామాలలో భవనరంగ కార్మికులతో సీఐటీయు మండల కార్యదర్శి కొడపాక యాకయ్య భవన నిర్మాణరంగ మండల కార్యదర్శి బాబు శనివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సీఐటీయు పోరాటాలు చేస్తూ కార్మికుల హక్కుల సాధనలో ముందువరుసలో ఉందన్నారు. దేశంలో రాష్ట్రంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలు కార్మికులకు శాపంగా మారాయన్నారు. సమావేశంలో భాస్కుల వెంకటేష్, బక్క రామచంద్రు, గొడిశాల రాజు, భవనరంగ కార్మికులు పాల్గొన్నారు.



# నూతన విత్తనాలు విత్తేందుకు స్థలాన్ని చదును చేయాలి

**-కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

**-నర్సరీలను పరిశీలించి సూచనలు చేసిన ఎంపిడిఓ**

కాటారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

నూతన విత్తనాలను విత్తేందుకు స్థలాలను చదును చేసుకోవాలని కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని ఆదివారంపేట, వీరాపూర్ నర్సరీలను పరిశీలించారు. నర్సరీలో నిల్వ ఉన్న మొక్కలు షిఫ్టింగ్ గ్రేడింగ్ చేపించి నూతన విత్తనాలు నాటడానికి స్థలాన్ని చదును చేసి సిద్ధంగా ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం ఆదివారంపేటలో అంగన్‌వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్‌కు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఆంజనేయులుతో పాటు ఎంపిఒ ఆర్.ఉపేంద్రయ్య, ఏపిఒ ఎన్.వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ మనోజ్ తదితరులు ఉన్నారు.






## సతీష్‌ని పరామర్శించిన చల్ల నారాయణ రెడ్డి

కాటారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కాటారం సతీష్ అనే వ్యక్తి అనారోగ్యంతో చికిత్స పొందుతూ బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సహాయాన్ని వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. వైద్యులతో మాట్లాడి నాణ్యమైన చికిత్స అందించాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు.

## అసత్యపు ప్రచారాలపై పోలీసుల నిఘా

**-భూపాలపల్లి డిఎస్పి అడ్లూరి రాములు**

**-వ్యక్తిగత దూషణలు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

చిట్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త



సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలు చేయరాదని, ఇక నుండి వాటిపై పోలీసులు నిఘా పెట్టాలని, వ్యక్తిగత దూషణలకు సంబంధించిన పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి డిఎస్పి అడ్లూరి రాములు హెచ్చరించారు. ఇతరుల ఉనికి కోసం మనోభావాలు దెబ్బతీసేలా, పరువు ప్రతిష్టలు భంగపడే విధంగా పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక హార్ధ్యమాల ద్వారా దుష్ప్రచారాన్ని ప్రోత్సహించే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇతరుల వ్యాఖ్యాలను పోస్ట్ చేసే ముందు పరిశీలనాంతరం పోస్ట్ చేయాలని సూచించారు. ఇందుకోసం అడ్మిన్‌లు సైతం జాగ్రత్త వహించాలని తెలిపారు. సోషల్ మీడియాలపై ఐకమందు నిఘా ఉంటుందని తెలిపారు. ప్రధానంగా వ్యక్తిగత దూషణలకు సంబంధించి పునరాలోచించుకోవాలని, అక్రమంగా కేసుల పాలు కావద్దని సూచించారు. వారివెంట ఎస్ఐ కృష్ణ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన పుట్ట శ్రీహర్ష

**-కృతజ్ఞతలు తెలిపిన మౌనిక తల్లిదండ్రులు**

**-హర్షం వ్యక్తం చేసిన ప్యాక్స్ ఛైర్మన్ శాంత కుమార్**

మహాముత్తారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



టీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్, టీఆర్ఎస్ యువజన నాయకుడు పుట్ట శ్రీహర్ష రక్తదానం చేసి బాసటగా నిలిచారు. వివరాల్లోకి వెలితే..మహాముత్తారం మండలంలోని కనుకునూర్ గ్రామానికి చెందిన అమలి మౌనిక అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణపాయ స్థితిలో ఉండగా వారి కుటుంబాన్ని సుట్ట శ్రీహర్ష దగ్గరుండి హైదరాబాద్‌లోని గాంధీ హస్పిటల్‌లో చేర్పించారు. వైద్యులతో నిత్యం మౌనిక ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటూ మెరుగైన చికిత్స అందించాలని కోరారు. సహయ సాకారాలు అందిస్తూ, శనివారం రక్తం అవసరం ఉందని వారి కుటుంబ సభ్యులకు తెలుపగా పుట్ట శ్రీహర్ష తానే స్వయంగా రక్తదానం చేసి అండగా నిలిచారు. ఈసందర్భంగా పుట్ట శ్రీహర్షకు మహాముత్తారం సింగిల్‌విండో ఛైర్మన్ సోమ శాంత కుమార్‌తో పాటు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## టిఆర్ఎస్ మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

మల్హర్‌రావు, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని మల్లంపల్లి టిఆర్ఎస్ పార్టీ మహిళా గ్రామ కమిటీని టిఆర్ఎస్ పార్టీ మంథని నియోకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు శనివారం టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ-సంపత్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్లంపల్లి గ్రామ అధ్యక్షురాలిగా వాంకుడోత్ స్వరూప, ఉపాధ్యక్షురాలిగా అట్టెం సరోజన, ప్రధాన కార్యదర్శిగా జాడీ ప్రమోద్, సభ్యులుగా సరోజన, లక్ష్మీ, దానవేన కొమురక్క, వినోద తదితరులు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడు అట్టెం సంతోష్, భూక్య సారయ్య, ఆంగోతు రవి, సంపత్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు

మహాముత్తారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మహాముత్తారం మండల ఆదివాసీ, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కర్నింగ మహేష్ ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని జయంతి వేడుకలను నిర్వహించినట్లు శనివారం తెలిపారు. ఈసందర్భంగా కొమురం భీం ఆదివాసీ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.



## సూర్యగ్రహణం సందర్భంగా ద్వార బంధనం

మహదేవపూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం 25న ద్వార బంధనం చేయబడునని ఆలయ కమిటీ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. సూర్యగ్రహణం సందర్భంగా ఉదయం 5:30నిమిషాలకు పూజా కార్యక్రమం అనంతరం ద్వార బంధనము చేయనున్నట్లు తెలిపారు. బుధవారం సంప్రోక్షణాధి కార్యక్రమం అనంతరం ఉదయం 7గంటల నుండి భక్తుల దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు. కావున భక్తులు గమనించి సహకరించాల్సిందిగా ఆలయ కమిటీ కోరింది.

## గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయం..

**-ములుగుపల్లి సర్పంచ్ దూలంల మల్లయ్య గౌడ్**

మహాముత్తారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ములుగుపల్లి సర్పంచ్ దూలంల మల్లయ్య గౌడ్ అన్నారు. శనివారం పంచాయతీ పాలకవర్గంతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈసందర్భంగా గ్రామంలో చేయవలసిన అభివృద్ధి పనుల గూర్చి చర్చించారు. ఉపసర్పంచ్ దయ్యాల మీన, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, వార్డు సభ్యులు కొర్రళ్ల సమ్మయ్య, గర్రెపెల్లి శ్రీనివాస్, పెద్దల సువర్ణ, చిర్ర లీలాదేవి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యం

**-కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌజ్**

కాటారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ప్రజా రక్షణే పోలీసు ప్రధాన లక్ష్యమని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో బాగంగా శనివారం కాటారం పోలీస్ స్టేషన్‌లో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయుధాలపై ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ఎంతోమంది పోలీసులు అమరులయ్యారని, వారి త్యాగాలు మరువలేనివన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తూ సేవా దృక్పథంతో సన్మార్గంలో ముందుకెళ్లాలన్నారు. అనంతరం పోలీస్, సీఆర్‌పిఎఫ్ వ్యవస్థ పనితీరు, సేవలపై, ఆయుధాల పనితీరుపై, షీ టీం సేవలు, అత్యవసర సమయాల్లో స్పందించాల్సిన తీరుపై విద్యార్థులకు సిఐ రంజిత్‌రావు, సిఆర్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ షాజి జోసెఫ్‌లు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సిఐ పొన్నమనేని రంజిత్ రావు, సిఆర్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ షాజి జోసెఫ్, కాటారం ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్, సిఆర్‌పిఎఫ్ ఎస్ఐ సుభాష్, సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సింగరేణి జీఎంకు సన్మానం

భూపాలపల్లి, అక్టోబర్ 22, (ప్రభాతవార్త

జీఎం ఎడ్యుకేషన్‌గా పనిచేస్తున్న కే పద్మనాభరెడ్డి ఈనెలలో పదవి విరమణ చేస్తున్న సందర్భంగా భూపాలపల్లి ఏరియా యాజమాన్యం శనివారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేయుచున్న అధికారి పద్మనాభరెడ్డిని ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభరెడ్డి సింగరేణి పరిశ్రమలో చేసిన సేవలను పలువురు



కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం విజయ ప్రసాద్, అధికారులు జోతి, రామలింగం, వెంకట్రామిరెడ్డి, సత్యనారాయణ, రాజగోపాలచారి, కవీంద్ర, అజ్మీర తుకారాం, రజని, కృష్ణప్రసాద్, బి శ్రీనివాస్, ఎండి షరీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

మొగుళ్ళపల్లి,అక్టోబర్22,(ప్రభాతవార్త:



మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు కేరలలో జరిగె ట్రేక్కింగ్ క్యాంప్‌కు డి.విజయ్ ఎంపికయ్యాడు,అలాగే కంబైండ్ ఆన్ వెల్ ట్రేనింగ్ క్యాంప్ లో 100 మిటర్ల పరుగు పందెం పోటిలో జె.సుశాంత్ వెండి పతకం సాధించగా విరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నరసింహ స్వామి శనివారం అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని,జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పాఠశాల ఎన్‌సిసి అదికారి జి.రాజయ్య, ఉపాధ్యాయులు ఉమారాణి, సదానందం, మధుసుదన్,విరయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డిజిలో దీపావళి వేడుకలు

భూపాలపల్లి, అక్టోబర్ 22, (ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో శనివారం దీపావళి పండుగ సందర్భంగా విద్యార్థులతో బొమ్మల కొలువు కార్యక్రమంను నిర్వహించారు. పండుగ విశిష్టతను ప్రతిబింబించే విధంగా కుల మంత వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగ దీపావళి అని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో దీపావళి వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో సంబరాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల సాధనకై సమిష్టిగా పోరాటం చేయాలి

**-దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీ కృష్ణ**

**-ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ**

మల్హర్‌రావు, అక్టోబర్ 22, (ప్రభాతవార్త



దివ్యాంగుల హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాటం చేయాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీ కృష్ణ గౌడ్, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని తాడిచర్లలో జరిగిన దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ, మల్లారంచ నాచారం గ్రామ కమిటీల ఎన్నికలకు ముఖ్య అతిథిగా హాజరై మండల గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షునిగా కనవేణి లక్ష్మణ్, ఉపాధ్యక్షునిగా విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షునిగా తాడబోయిన రాజయ్య ఎన్నిక కాగా మల్లారం గ్రామ కమిటీ సభ్యునిగా కుసుమ రవీందర్, నాచారం సభ్యునిగా పోలసాని శ్రీనివాస రావును ఎన్నుకున్నారు. ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇందరాపు ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ స్థాయి క్రీడలు ప్రారంభం

భూపాలపల్లి, అక్టోబర్ 22, (ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో బాల్ బాడ్మింటన్, కబడ్డీ పోటీలను జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం ఏరియా స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతుండగా ఫైనల్ మ్యాచ్‌కు హాజరైన క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించటం జరిగింది. పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం, క్రీడల గౌరవ కార్యదర్శి గుండు రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**ఎన్ ఎన్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోడిమాల శ్రీనివాస్ రావు**

వరంగల్ అక్టోబర్ 22(ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాలలో సందర్భంగా ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోడిమాల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించి, స్థానిక మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో జరిగిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రమేష్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ పై చక్కటి పోలీస్ స్టేషన్లో గల వివిధ విభాగాల పై చక్కటి అవగాహన కలిగించారు. దేశానికి సరిహద్దుల్లో సైనికులు ఎలాగో దేశంలో ఇక్కడ మనకు పోలీసులు అలాగా మనము హాయిగా ప్రశాంతంగా నిర్భయంతో ఉన్నామంటే దానికి కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజిరెడ్డి, ఏఎస్ఐలు సంపత్, యాదగిరి, అధ్యాపకులు ఎస్ సంజీవ, డాక్టర్ శ్రీధర్,చండీశ్వర్ సీనియర్ వాలంటీర్లు కోమాకుల జయజ్ఞ, అరుణ్ ,సాకేత్, కార్తికేయ, సుజిత్, ఆదిత్య, జాహ్నవి,సునీత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## టి.ఆర్.ఎస్ పార్టీలో సముచిత స్థానం కోల్పోతున్నాము

**టి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్ కు బహిరంగ లేఖ**

**నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి అజీమ్**

వరంగల్ అక్టోబర్ 22,(ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సమితిలో పార్టీని నమ్ముకున్న సీనియర్ నాయకులకు సముచిత గౌరవ స్థానం దక్కడం లేదని నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.డి అజీమ్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న వికలాంగుల కార్పొరేషన్ కార్యక్రమంల్లో కనీస సమాచారం ఇవ్వని పరిస్థితి ఉండడం పై టిఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కు బహిరంగ లేఖ విడుదల చేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎం.డి.అజీమ్ టి.ఆర్.ఎస్ పార్టీ లో ఆవిర్భావం నుండి పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నమ్మకంగా చురుకుగా పని చేస్తూ 2006లో నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుగా వికలాంగుల సంక్షేమం కోరి తానే స్వయంగా ఏర్పాటు చేసి వికలాంగుల పక్షాన పని చేయడం జరుగుచున్నది, రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రభుత్వం వికలాంగులకు పెద్దఎత్తున బ్యాటరీ సైకిల్స్,ట్రై సైకిల్స్, మోటార్‌సైకిల్స్ ను అందజేయడమే కాకుండా ప్రతి వికలాంగుడికి 3016 పెన్షన్ ను అందజేస్తుంది. వికలాంగుల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడిగా రాష్ట్ర స్థాయిలో అనేక మంది వికలాంగులను పార్టీలో చేరేలా ప్రోత్సహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నాను. ఈ మధ్య కాలంలో రాష్ట్ర వికలాంగుల చైర్మన్ వాసుదేవరెడ్డి పనితీరు నియంతగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తుంది. వికలాంగులకు సంబంధించిన సమావేశాల సమాచారం, వికలాంగులు పొందాల్సిన సౌకర్యాల గురించి ఇప్పటి వరకు సమాచారం ఇచ్చిన దాఖలాలు లేవు. రాష్ట్ర ఆవిర్భావంనుండి వాసుదేవ రెడ్డి చైర్మన్ గా కొనసాగించడం పట్ల రాష్ట్ర ంలోని తోటి వికలాంగులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత మునుగోడు ఉపఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో పాల్గొనాలని చైర్మన్ నుండి ఇంతవరకు సమాచారం అందకపోవడం ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి ఎన్నో సందర్భాలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నాము. కానీ ప్రస్తుతం పొమ్మన లేక పొగబెట్టే మాదిరిగా రాష్ట్రంలోని వికలాంగుల నాయకులపై దాడి కొనసాగుతుంది. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన తూ.చా తప్పకుండా శిరసావహించే తమ సేవలు వినియోగించుకోని, నాలాంటి వారికి సముచిత స్థానం ఇవ్వాలని కోరుకుంటున్నాం.

## వి.డి.ఎఫ్ బియ్యం పట్టుకున్న మామునూర్ పోలీస్‌లు

మామునూర్, అక్టోబర్ 22(ప్రభాతవార్త :

అక్రమంగా ప్రభుత్వం రేషన్ బియ్యం ను తరలిస్తున్న వాహనాలను మామునూర్ పోలీసులు పట్టుకున్నారు. మామునూర్ పోలీస్‌లు ఎస్ఐలు రాజేష్ రెడ్డి, కృష్ణవేణిలు తెలిపిన వివరాల ప్రకారం కరిమాబాద్ బీరన్నకుంట గ్రామానికి చెవదిన కోలిపాక రమేష్ తండ్రి కోర్నెల్, వయస్సు 22 సంవత్సరాలు, కోలిపాక రేణుక భర్త కోర్నెల్ వయస్సు35 సంవత్సరాలు వీరు 4800 రూపాయల విలువగల 8క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా



తరలిస్తున్న వాహనాలన్ని , జక్కలొద్ది ప్రాంతంలో భాగంగా బొల్లికుంట వద్ద మునిగాల రాజు తండ్రి దేవేందర్ 25 సంవత్సరాలు గ్రామం చెన్నారంకు చెందిన ఇతను అక్రమంగా 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం వీటి విలువ 6300 కట్రాల మధ్య బొల్లికుంట గ్రామం వద్ద తనికి చేస్తుండగా రేషన్ బియ్య ం వ ట్టు కు న్నా మ ని ఎస్ఐలు రాజేష్ రెడ్డి, కృష్ణవేణిలు తెలుపుతూ అలాగే పిడిఎస్ బియ్యం పట్టుకోవడానికి జరిగిందని తెలిపారు.

## ఘనంగా కొమురం భీం జయంతి ఉత్సవాలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** ఆదివాసుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి కొమురం భీం అని నాయకులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో కొమురం భీం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ కొమురం భీం నిజాం పాలకుల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసుల పక్షాన నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం చాగంటి ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపల్ వై. కృష్ణప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మహిపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బుర్రా గోవర్ధన్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో హైకోర్టు న్యాయమూర్తి సిహెచ్. రాజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు.

**....... టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో**

అటవీ రక్షణ కోసం పోరాడిన ఆదివాసి ముద్దబిడ్డ కొమురం భీం అని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో కొమురం భీం జయంతి వేడుకలను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బలాస్టి రమేష్, కార్యదర్శి సోమ విష్ణువర్ధన్, రాచకొండ ఉపేందర్, విద్యాసాగర్, శ్రీనివాస్, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, రమేష్, రవి, ఎస్కె సర్వర్, ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్లాస్టిక్ అమ్మకాల్లో మున్సిపల్ సిబ్బంది జోక్యం

**మహబూబాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** కొంతమంది ఎలాంటి అనుమతులు లేకున్నా మహబూబాబాద్ జిల్లా



కేంద్రంలో ప్లాస్టిక్ దుకాణాలతో పాటు పచ్చళ్ల జాడీలు విక్రయాలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే శనివారం మున్సిపాలిటీ పరిధిలో కురవి గేటు ప్రాంతంలో ఉన్న ఒక జాడీల దుకాణానికి కొనుగోలుదారులు వెళ్లగా జాడీలను కొనుగోలు చేసి బిల్లులు కావాలని దుకాణం యజమానిని అడుగుతున్న క్రమంలో దుకాణంలో ఉన్న మున్సిపల్ సిబ్బంది సుధాకర్ అనే వ్యక్తి కలుగచేసుకొని బిల్లులు ఇక్కడ ఇవ్వం కిరాణం దుకాణాలలో తీసుకోమంటూ లబ్ధిదారుని బెదిరించే విధంగా మాట్లాడారు. దీంతో అక్కడ కొంత ఘర్షణ వాతావారణం నెలకొంది. వెంటనే దుకాణం యజమాని కలుగచేసుకోవడంతో వివాదం సద్దుమనిగింది. జాడీల దుకాణంలో మున్సిపల్ సిబ్బంది జోక్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## గుమ్ముడూరు సబ్‌సెంటర్‌లో వైద్య పరీక్షలు

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** బిపి, షుగర్, కాన్సర్, ఇతర వ్యాధులకు సంబంధించిన రోగులను



వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి శనివారం జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం అందించిన కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, ఆరోగ్య విస్తరణాధికారి రామకృష్ణ, సూపర్వైజర్ రత్నకుమారి, సువర్ణ, విజయ, సృజన, శారద, విజయ కుమారి, లలిత, ఆశా కార్యకర్తలు రమణ, ఉమాదేవి, పుష్ప, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై**

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాబోధనపై ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై



అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నందమూరి నగర్ ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులను పాఠాల విద్యాబోదనపై అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాబోధన పట్ల నిర్లక్ష్యం చూపకూడదని విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు విద్యాధికారి మందుల శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## ఎల్‌హెచ్‌పిఎస్ వివిధ మండలాల నూతన కమిటీ ఎన్నిక

**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** లంబాడ హక్కుల పోరాట సమితి (నగరభేరి) మహబూబాబాద్



జిల్లాలోని వివిధ మండలాలతో పాటు గౌరవాధ్యక్షులను ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుల బోడ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులుగా పట్టణంలోనే సాలారుతండకు చెందిన బదావత్ శ్రీను నాయక్, జిల్లా కార్యదర్శిగా భూక్యా లాల్‌సింగ్, పట్టణ గౌరవాధ్యక్షులుగా కేలోతు మల్సూర్, బయ్యారం మండలాధ్యక్షులుగా బదావత్ నరేష్, గార్ల మండలాధ్యక్షులుగా భూక్యా కాంతారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజి, వెంకన్న, సిద్ధు, సంతోష్, పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రను జయప్రదం చేయండి

**మహబూబాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** నేటి నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు రాష్ట్రంలో చేపట్టనున్న రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల సురేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని విభజించి ముక్కలు చేస్తూ రాజకీయ లబ్ధి కోసం పరిపాలన చేస్తుందని ప్రజలను ఏకం చేస్తూ దేశరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని దానిలో భాగంగానే రాహుల్ గాంధీ మహోత్తరమైన నిర్ణయం తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత్ జోడో పాదయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. ఈ యాత్రకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు భాగస్వాములు కావాలని కోరారు.



## దళితులకు ఉచిత విద్యుత్‌ను అందించాలి

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**

**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** ప్రభుత్వం దళితులకు సంక్షేమ పథకాలతో పాటు ఉచిత విద్యుత్ పథకాన్ని 342 జివో ప్రకారం అందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 300 ఉచిత యూనిట్ల విద్యుత్‌ను ఇవ్వాలని విద్యుత్ అధికారుల వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, తక్షణమే ఆపాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, మందుల మహేందర్, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.



## చనిపోయిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో



1993-94 విద్యాసంవత్సరంలో 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు దేవాలయంలో అర్చక వృత్తి కొనసాగిస్తున్న రామాయణం పవన్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతిచెందిన తోటిస్నేహితుడి కుటుంబానికి తోటి సేహితులు ఆర్థిక చేయూత అందించారు. శనివారం తోటి స్నేహితులు స్థానికంగా బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం కుటుంబానికి 55వేల రూపాయలు అందించి, స్నేహం యొక్క గొప్పతనాన్ని నిరూపించారు. ఆధైర్యపడవద్దని, కానరాని లోకానికి చేరుకున్న మాస్నేహితుడి ఆత్మకు శాంతిచేకూరాలని ఆభగవంతుడిని కోరుకొంటు మాస్నేహానికి గుర్తుగా ఎల్లవేళలా అండగా నిలుస్తామని మనోధైర్యం అందించారు. స్నేహితుడి స్నేహాన్ని మరిచిపోకుండా కుటుంబానికి అండగా నిలుస్తు ఆర్థిక సహాయం అందించడటం పట్ల పలువురు, ప్రముఖులు ప్రశంసించి అభినందించారు. ఈకార్యక్రమంలో తోటి స్నేహితులు కత్తిరామకృష్ణ, వీరబత్తిని రాము, తాళ్ళూరి కొండల్‌రావు, వెంగళివేణు, జింకరవి, లావూడ్య వీరన్న, తదితరులున్నారు.

# చట్టాలపై అవగాహణ కలిగి ఉండాలి : ఎస్పీ శరత్‌చంద్రఫవార్

నెల్లికుదురు,అక్టోబర్ 22,ప్రభాతవార్త

నేటి పరిస్థితులకు అనుగుణంగా బాలబాలికలు చట్టాలపై అవగాహణ కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రఫవార్ సూచించారు.శనివారం మండల కేంద్రంలోని అమూల్య గార్డేన్‌లో నెల్లికుదురు పోలీస్‌శాఖ ఎస్సై పత్తిపాక జితేందర్ ఆధ్వర్యంలో బాలబాలికలకు నేరాల నివారణపై అవగాహణ సదస్సును జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు.అనంతరం సదస్సు తొర్రూరు సిఐ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ...బాలబాలికలు సెల్‌పోన్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,అపరిచిత మాయమాటలకు మోసపోయి భవిష్యత్‌ను నాశనం చేసుకొవద్దన్నారు.పట్టుదల క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అదిరోహించాలన్నారు.మహిళల రక్షణకు రాష్ట్రప్రభుత్వం అనేక చట్టాలకు రూపకల్పన చేసిందన్నారు.బాలికలు సోషల్ మీడియాపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.లోన్‌యాఫ్‌లను ఎట్టిపరిస్థితుల్లో ఇన్‌స్టాల్ చేసుకొవద్దన్నారు.బాలబాలికల రక్షణకోసం ఏసమయంలోనైనా రక్షించడానికి పోలీసులు ఉన్నారనే మనోధైర్యాన్ని కలిగి ఉండాలన్నారు.విపత్కర పరిస్థితులను సైతం ఎదుర్కోని ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను శాలువాతో సన్మానించి నగదు ప్రోత్సకాలు అందచేశారు.ఈ కార్యక్రమంతో తొర్రూరు డిఎస్పీ రఘు,సిడబ్యుసి చైర్‌పర్సన్ నాగవాణి,ఎస్సైలు జితేందర్,సతీష్,అదనపు ఎస్ఐ కరుణాకర్,విఎంఎఫ్ చైర్మెన్ తక్కెళ్ళపెల్లి రవీందర్‌రావు,ఎంఈఓ రామునాయక్,ఏఎస్సై కందునూరి వెంకన్న,గుంటుక యాకయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**తొర్రూరులో............**

తొర్రూరు : పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మహాబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కొనియాడారు.శనివారం పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ అమరులకు నివాళులు ఆర్పించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిబిరంలో పాల్గొన్ని రక్తదానం చేసిన వారికి రెడ్‌క్రాస్ వారితో కలిసి సర్టిఫికేట్‌లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాలంతా ప్రశాంతంగా జీవిస్తున్నారంటే అది పోలీస్‌ల కృషి వల్లేనని అన్నారు.రాత్రి పగలు ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వహించడం వల్లే శాంతిభద్రతలు అదుపులో ఉంటుంన్నాయన్నారు.పోలీస్ శాఖలో పనిచేసేందుకు యువత ముందుకు రావాలన్నారు.యువతతోపాటు మహిళలు కూడా రక్షణ విధులు నిర్వహించేందుకు ఆసక్తి చూపాలన్నారు.మన కొరకు ప్రాణత్యాగాలు చేసిన



మరవారి కోరకు రక్తదానం చేసి,సమాజానికి సాయం చేయడం ఒక అధ్బుతమైన సందర్భం అన్నారు.తలసేమీయాతో బాధపడుతున్న చిన్నారులకు అండగా రెడ్ క్రాస్ నిలవడంతో మనము కూడా వారి ప్రాణాలను కాపాడే యజ్ఞంలో భాగస్వాములవ్వాలన్నారు.రక్తదానంలో పాల్గొన్న యువజన సంఘ నాయకులకు,యువతకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిఎస్పీ రఘు,సిఐ సత్యనారయణ, ఎస్సై సతీష్,రియాజ్ పాషా,సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు అండగా టీఆర్ఎస్ పార్టీ

పెద్దవంగర,అక్టోబర్ 22,ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని మండల



అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మలు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని అవుతాపురం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు గద్దల యాకయ్య (50) అనార్యోంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్,నాయకులు శ్రీరాం సుధీర్‌బాబు,రాజుయాదవ్ ,కృష్ణమూర్తి సత్తయ్య,గోపాల్‌రెడ్డి,రమేష్,గద్దల వెంకన్న,సోమనర్శయ్య, యాకయ్య, కేశవులు,అశోక్,ఎల్లయ్య, పార్శరాములు,వెంకటసోములు ,యాకసోములు ,దయాకర్,కుమార్,సోమల్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్యదైవం కొమురంభీం

తొర్రూరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త

గిరిజనుల ఆరాధ్యదైవం కొమురంభీం అని నియోజకవర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యలయంలో కొమురం భీం జయంతి వేడుకలను బీజేపీ తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసుల ఆత్మగౌరవ ప్రతిక, నిజాం నిరంకుశ పాలనపై గెరిల్లా యుద్ధం చేసిన పోరాట యోధుడన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాంమ్మోహన్ రెడ్డి,నాయకులు పులేందర్, రవిబాబు ,శ్రీమాన్,యాకయ్య,రాజేష్,భరత్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఆయుర్వేదంతో ధీర్ఘకాలిక వ్యాధులు దూరం

తొర్రూర్,అక్టోబర్ 22,ప్రభాతవార్త

పురాతన ఆయుర్వేద వైద్యంతో ధీర్ఘకాలిక వ్యాధులు సైతం నయం చేయవచ్చని ఆయుర్వేద మందులతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని డిప్యూటి జిల్లా వైద్యాధికారి డా.గుండాల మురళిధర్ అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ధన్వంతరీ 7వ జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయుర్వేద వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డేవిడ్,ఆర్‌డివో రమేష్,మున్సిపాల్ చైర్మన్ రామచంద్రయ్య,ప్రోగ్రామ్ ఆధికారి సుధీర్‌రెడ్డి,విజయ్ కుమార్,కౌన్సిలర్‌లు,డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## రాష్ట్ర కమిటీ సభ్యులుగా చిన్నరాములు

దంతాలపల్లి,అక్టోబర్ 22,ప్రభాతవార్త

ఇటీవల బోనగిరి యాదాద్రి జిల్లాలోని యాదగిరి గుట్టలో జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మీక సంఘం మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన తండ చిన్నరాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘ నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన చిన్నరాములుకు అభినందనలు తెలుపుతూ సంఘం బలోపేతానికి ఈ ప్రాంతంలో కృషి చేయాలని కోరారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణి

గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:

స్థానిక హరిజన చారీస్ ప్రాథమిక పాఠశాలలోని 1నుండి5వ తరగతి చదువుకుంటున్న 48మంది విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన



ఏకరూపదుస్తులు, రెండవ విడత(పార్టు2) పాఠ్యపుస్తకాలను మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రధానోపాద్యాయులు బి.వీరు,తో కలిసి పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని, నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూపదుస్తులు, మద్యాహ్న భోజనం అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో క్రమశిక్షణతో విద్యనేర్చుకొని ఉన్నత భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. బాల్యదశలో విద్యను పటిష్టంగా నేర్చుకొనేందుకు ఉపాద్యాయులు విధిగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ వీరేషం, కోఆప్షన్ సభ్యురాలు మసూధ, ఉపాద్యాయులు వీరభద్రం, విద్యార్థులు, తదితరులున్నారు.

## గ్రామ గ్రామాన ఎంసిపిఐ పార్టీని భలోపేతం చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేసే విధంగా విధంగా నిరంతరం పాటుపడాలని డివిజన్ కార్యదర్శి మహ మ్మద్ రాజాసాహెబ్ అన్నారు. మండలంఓలని తిమ్మంపేట గ్రామంలో శనివారం ఓంకార్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ ఆశయ సాధన కోసం నిరంతరం అహర్నిషలు కృషి చేయాలన్నారు. భూమి, భుక్తి నిరుపేదల కోసం అహర్నిషలు పోరాటాలు చేశారన్నారు. బూర్జువ ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల కోసం పోరాటాలు చేశారన్నారు. భారత రాజ్యాంగ ప్రాధాన్యతను ప్రజాస్వామ్య హక్కులు, విధుల గురించి అవగాహన కల్పించేవారన్నారు. ఎంసిపిఐయు పార్టీకి పూర్వ వైభవం వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి కొమురయ్య, సుదర్శన్‌రెడ్డి, ఎలకంటి చిన్న ఎల్లయ్య, నాగెల్లి భాస్కర్, కౌసల్య, కృష్ణవేణి, దండు చిన్న సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయు హక్కుల పోరాట కారునికి జోహార్లు

*కొత్తగూడ అక్టోబర్ 22 ప్రభాతవార్త*

ఉపాధ్యాయు ఉధ్యమ వేగుచుక్క,విద్యారంగ పరిక్షణకై పోరాటాలు చేసిన రాష్ట్ర యూటీఎఫ్ ప్రధానకార్యదర్శి నాగటి నారాయణ మృతి చెందడంతో శనివారం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి సంతాప సభ నిర్వహించిన మండల యూటీఎఫ్ ఉపాధ్యాయులు ఈ సంధర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నారాయణ మృతి ఉపాధ్యాయు ఉధ్యమానికి తీరని లోటని,ఉపాధ్యాయుల హక్కులకై అలుపెరగని పోరాట పటిమతో ముందుకు సాగిన మహోగొప్పవ్యక్తిఅని అన్నారు.అంకిత భావం,వృత్తి నిబద్ధత,సమస్యల పట్ల నిజాయితీ పోరాటం అన్ని కలిగలిసిన నారాయణ నేటి తరానికి ఆదర్శనీయుడని అన్నారు.యూటీఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా, అధ్యక్షులుగా,జేఏసికో చైర్మన్‌గా సుధార్ఘకాలం పనిచేసి ఎన్నో చారిత్రక పోరాటాలకు నేతృత్వం వహించి ఉపాధ్యాయ,ఉద్యోగ చరిత్రలో తనదైన ముంద్రవేశారని కొనియాడారు.తుదకంటా నిరాడంబరంగా జీవించి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారని,విలువలతో కూడిన ఉద్యమాలను నడిపిచారని అన్నారు.పదవి విరమణ అనంతరం కూడా తల్లిదండ్రుల సంఘం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాటశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వానికి ఎనో ప్రాతినిద్యాలు చేశారని తెలిపారు.విద్యా రంగం పట్ల ఒక స్పష్టమైన అధ్యయనంతో చాలా దినపత్రికలకు వ్యాసాలు రాసేవారని ఆయన మృతి ప్రభుత్వ విద్యారంగానికి,ఉపాధ్యాయ లో కానికి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి యాకూబ్,జిల్లా కార్యదర్శి మల్కం వీరస్వామి,మండల అధ్యక్షులు తురుస శ్రీరాములు,ఉపాధ్యాయులు వట్టం సాయిలు,పూనెం రాంచందర్,వాసం కొమ్మాలు,జెజ్జరి శివకృష్ణ,దనసరి అంజయ్య,ఈసం నారాయణ,సుంచ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

*గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి తాము చదువుతున్న విద్యా సంస్థలకు పేరు తీసుకురావాలని గూడూరు బాయ్ స్ హైస్కూల్ హెచ్ఎం పొదెం కాంతారావు కోరారు. ఏటూరునాగారం ఐటిడిఎ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో తమ పాఠశాలకు చెందిన సబావట్ సంజీవ్, వాంకుడోతు విఘ్నేష్‌లు పరుగు పందెంలో, పూర్వ విద్యార్థి బి.సాగర్ డిస్కస్‌త్రోలో జాతీయ స్థాయికి ఎంపిక కాగా వారిని శనివారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడోత్స వాలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులు తమ భవిశ్యత్తులో క్రీడల్లో ప్రతిభను ప్రదర్శిస్తూ వారి జీవితాలను సరైన మార్గంలో నడిపించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదాశివ, హరిశంకర్, సునీత, శరత్‌బాబు, శ్రీనివాస్, శ్రీధర్, అనిల్‌కుమార్, మహబూబలి, నర్సయ్య, కల్యాణి, సులోచన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి లక్ష్యాలను చేరుకోవాలి

### 6వ జోనల్ లెవల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రిన్సిపల్

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*

స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల క్రీడా పాఠశాల, కళాశాల ఆవరణలో 6 వ జోనల్ లెవల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా రెండవ రోజు శనివారం పలు క్రీడలను ప్రిన్సిపల్ వెంకటేశ్వరరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో క్రీడా కారులు ఉత్తమ ప్రతిభను కనబరిచి లక్ష్యాలను చేరుకోవలన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్, ఖో .. ఖో, కబడ్డి, బాక్సి ంగ్, బాట్మెంటెన్ క్రీడలను ప్రారంభి ంచారు. అండర్ 14 హ్యాండ్ బాల్ విభాగంలో కాటారం వర్సెస్ దామర వంచ ఫైనల్‌కు చేరుకుందని, అండర్ 17 విభాగంలో అశోక్ నగర్ వర్సెస్ కాటారం ఫైనల్‌కు చే రుకుందన్నారు. అండర్ 17 విభాగంలో బాల్ బ్యాట్మెన్ ఏటూర్‌నాగారం వర్సెస్ మహబూబాబాద్ ఫైనల్‌కు చేరుకుందని, అండన్ 14 వాలీబాల్ విభాగంలో ములుగు వర్సెస్ వరంగల్, ఏటూర్‌నాగారం వర్సెస్ అ శోక్ నగర్ సెమీ ఫైనల్‌కు చేరుకుందన్నారు. అండర్ 17 విభాగంలో దామర వంచ వర్సెస్ ఏటూర్‌నాగారం సెమీ ఫైనల్ చేరుకుందని, అండర్ 19 విభాగంలో కాటారం వర్సెస్ రెడ్యాల సెమీ ఫైనల్‌కు చేరుకుందని తెలిపారు. అండర్ 19 విభాగంలో కబడ్డీలో దామరవంచె వర్సెస్ ఏటూర్‌నాగారం ఫైనల్‌కు చేరుకుందని, అండర్ 17 విభాగంలో కాటారం వర్సెస్ వరంగల్ సెమీ ఫైనల్‌కు చేరుకుందని, ఏటూర్‌నాగారం వర్సెస్ దామర వంచె సెమీ ఫైనల్‌కు చేరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన పీఈటీ, పీడీలు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నియోజకవర్గ నాయకురాలు

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

మండలంలోని ఒబులాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి



దుద్దుల రాజ్ ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిజెపి నియోజకవర్గ నాయకురాలు, మాజీ జడ్పిటిసి జెఎన్.సునీత వెంకట్ శనివారం పరామర్శించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు రైస్, అయిల్ డబ్బా అందించి వారి పిల్లలను ఎంతవరకు చదివితే అంతవరకు చదివించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాద్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం నవీన్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు గుండు భూమగౌడ్, వెంకటేష్, కోరుట్ల నవీన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌజ్

*దుగ్గొండి, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం పోలీస్‌స్టేషన్‌లో శనివారం పోలీస్ అమరవీరుల వారోత్స వాల సందర్భంగా విద్యార్థులకు ఓపెన్ హౌజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వాహణ శైదీలను బందించే బందిఖానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కేసులు ఏవిధంగా నమోదు చేయాలి, విధులు ఏవిధంగా నిర్వహించాలి, పోలీస్ అధికారులపై అవగాహన కల్పించారు.




## గంగారం ఎహెచ్ఎస్ బాలిక ప్రతిభ

*గంగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

ఏటూరునాగారంలో నిర్వహించిన ట్రైబల్ వెల్ఫేర్ స్టేట్ మీట్‌లో పాల్గొన్న గంగారం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నతపాఠశాల విద్యార్థిని ఈసం సుస్మిత పరుగు పందెంలో తన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిందని ఆ పాఠశాల హెచ్ఎం పుల్సం శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థిని సుస్మిత రా ష్ట్రస్థాయి 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 100 మీటర్ల పందెంలో ద్వితీయస్థానం సాధించిందన్నారు. త్వరలో భద్రాచలంలో నిర్వహించనున్న ఇంటర్‌స్టేట్ స్పోర్ ట్స మీట్‌లో సుస్మిత పాల్గొననుందన్నారు. స్టేట్ లెవల్ క్రీడల్లో విజేతగా నిలిచి ఐటిడిఎ పిఒ చేతుల మీదుగా మెడల్ స, సర్టిఫికెట్లు పొందిన సుస్మితను పాఠశాల ఉపాధ్యాయబృందం అభినందించింది. ఈమేరకు శనివారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పిడి నాగేశ్వర్‌రావు, డిప్యూటి వార్డెన్ సంధ్య, ఉపాధ్యాయులు యాకలక్ష్మి, రమాదేవి, లక్ష్మి, సుధాకర్, పూల్‌సింగ్, రంజిత్, కవిత, అనసూర్య, శాంత పాల్గొన్నారు

## గూడూరులో పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ

*గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాలను పురస్కరించుకొని



గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గూడూరు ఎస్ఐ దిలీప్ ఆధ్వర ్యంలో పోలీస్ సిబ్బంది, స్థానిక విద్యాసంస్థల విద్యార్థులతో పోలీస్‌స్టేషన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొవొ ్వత్తులు చేతబూని ర్యాలీ చేపట్టారు. అమర పోలీసులను స్మరిస్తూ వారికి జోహార్లంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు ఎఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల స్మారకార్థం రక్తదాన శిభిరం

*దంతాలపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

ప్రజల రక్షణ కోసం నిరంతరం పోరాడుతూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల స్మారకార్థం జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో పోలీసులు రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ శిభిరానికి మండల కేంద్రం నుండి యువకులు తరలివెళ్లారు. అనంతరం ఎస్సై జగదీష్ మాట్లాడుతూ యువకులు స్వచ్ఛందంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చి రక్తదానం చేయడం సంతోషదాయకమని మీరు చేసిన ఈ రక్తదానం ఆపదలో ఉన్నవారికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రక్షణ చర్యలను ప్రతి ఒక్కరు పాటించాలి

## కేటికే ఓసీపీ 03, వర్క్‌షాపులో రక్షణ పక్షోత్సవాలు

## హాజరైన జీఎం సేఫ్టీ గురువయ్య, ఏరియా జీఎం శ్రీనివాసరావు

**భూపాలపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

సింగరేణి భూగర్భ గనులలో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలు పాటించాలని జీఎం సేఫ్టీ కే గురువయ్య, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. 53వ రక్షణ వార్సికోత్సవాలను పురస్కరించుకొని కేటికే ఓసీపీ 03, ఏరియా వర్క్‌షాపులో రక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, జీఎం సేఫ్టీ కే గురువయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమలో కార్మికులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్‌లు రక్షణ ప్రతిజ్ఞ అనంతరం విధులకు హాజరు కావాలని కోరారు. దీంతో పని స్థలాల్లో రక్షణ విషయంలో అప్రమత్తంగా ఉంటారని, ఇందు కోసం ప్రతి ఒక్క ఉద్యోగి నియమనిభందనలను పాటించాలన్నారు. సింగరేణిలో ఉద్యోగంతో పాటు రక్షణ సూత్రాలను పాటించాలని అన్నారు. రక్షణ అంటే ప్రమాదంను నివారించటంతో పాటు పరిపూర్ణమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ సుఖ సంతోషాలతో జీవించడమే అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలను పాటించాలని సూచించారు. రక్షణపై అవగాహన పెంచటం కోసం అనేక చర్యలు చేపడుతున్నప్పటికి ప్రతి ఏటా రక్షణ వారోత్సవాలను నిర్వహించటం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 17 నుండి 28 వరకు భూపాలపల్లి ఏరియాలో వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎస్ఎంపి నియమ నిభందనలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు. అనంతరం గనిలోని వివిధ విభాగాల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు ఎల్‌వి సూర్యనారాయణ, ఎస్ వెంకటేశ్వర్‌రావు, ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్ పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.





# మాల్యా తండా - వీరారం డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేదెన్నడు?

## అర్థాంతరంగా నిలిచిన డబుల్ రోడ్డు పనులు

## నరకయాతన పడుతున్న ప్రయాణీకులు

**మరిపెడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని సాయిబాబా క్రాస్ రోడ్డు నుండి వీరారం మీదుగా విస్సంపల్లి క్రాస్ రోడ్డు వరకు పిఎంజిఎస్‌వై నిధులతో తొమ్మిది కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డు వేసేందుకు గత సంవత్సరం డిసెంబర్ నెలలో అట్టహాసంగా ఎంపీ కవిత చేతుల మీదుగా శంఖుస్థాపన చేశారు. 5 కిలోమీటర్ల మేర అసంపూర్తిగా పూర్తి చేశారు. కానీ మిగిలిన సగం రోడ్డులో కంకర రాళ్లు పరచి పనులు మధ్యలోనే నిలిపివేశారు. దీంతో వాహనదారులు నానా తంటాలు పడుతూ, తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. పనులు నిలిచిపోయి 8 నెలలు కావస్తున్నా మిగిలిన పనులను నిర్మించడంలో కాంట్రాక్టర్, అధికారులు పట్టించుకోకపోవడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా కల్వర్టు గుంతలో పడి ఒకరు మృతి చెందగా, మరెందరో గాయాల పాలయ్యారు. ప్రాణాలు పోతే తప్ప రోడ్డు మరమ్మత్తులు చేపట్టరా అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ముదూళి లేవడంతో ప్రయాణం చేసే వాహనదారులకు ప్రాణసంకటంగా మారిందనటంలో అతిశయోక్తి లేదు. కాంట్రాక్టర్‌తో అధికారులు కుమ్మక్కైనందుకే మధ్యలో పనులు నిలిపివేశారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మధ్యలో నిలిచిన పనులను సత్వరమే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.



# పార్కింగ్ స్థలాలలో అక్రమ కట్టడాలపై అధికారుల దాడులు

## వార్తా దినపత్రికలో వరుస కథనాలకు స్పందన

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త**

ఒకప్పుడు మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ కేంద్రం కేంద్రంగా ఉండగా తర్వాత జిల్లా కేంద్రంగా ఏర్పడడంతో మేజర్ గ్రామ పంచాయితీ నుండి పురపాలక సంఘంగా ఏర్పడ్డ తర్వాత జిల్లా కేంద్రం రోడ్ల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనులు కూడా కొనసాగుతుంది. ఈ క్రమంలోనే కొంతమంది వ్యాపారస్తులు రోడ్లకు ఇరువైపులా జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో భవనాలను నిర్మించుకొని అద్దెలకు ఇచ్చి నెలవారిగా ఆదాయం పొందుతున్నారు. అయితే భవనాలను అద్దెకు ఇచ్చే క్రమంలో పార్కింగ్ స్థలాలు కూడా ఏర్పాటుచేయాలి. అలా కాకుండా అధికారులకు మాత్రం పార్కింగ్ స్థలాలు చూపి అదే స్థలంలో చిన్న చిన్న గదులు ఏర్పాటుచేసి అద్దెకు ఇచ్చి నెలవారిగా ఆదాయం సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. జిల్లా కేంద్రంగా మహబూబాబాద్ ఏర్పడ్డ తర్వాత జిల్లా నలుమూలల నుండి ప్రజలు వివిధ పనుల కోసం వచ్చి వెళుతుంటారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్యతో పాటు వాహనాల రాకపోకలు కూడా పూర్తి స్థాయిలో పెరిగిపోయాయి. వ్యాపారస్తులు పార్కింగ్ స్థలాలు కేటాయించకుండా ఉండడంతో వాహనదారులకు ఇబ్బందులే కాకుండా ట్రాఫిక్ పోలీసులతో అనేక కష్టాలు పడుతున్నారు. ఈ సంఘటనలపై గత కొన్ని రోజుల నుండి వార్తా దినపత్రికలో పార్కింగ్ స్థలాలు ఎక్కడ అనే కథనం రావడంతో స్పందించిన అధికారులు శనివారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్ యూనియన్ బ్యాంకు (ఆంధ్రా బ్యాంకు) కింది భాగంలో పార్కింగ్ స్థలంలో ఉన్న గదులను కూల్చివేశారు. దీంతో ప్రజలతో పాటు వాహనదారులు ఈ ఒక్కచోటే కాకుండా పట్టణంలో మిగతా ప్రాంతాలలో కూడా పార్కింగ్ స్థలాల కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.






# రైతులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దు

## పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక




**మహబూబాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పత్తి కొనుగోలుపై సమావేశం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి పంట దిగుబడి అంచనా మేరకు కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, జిల్లాలో వానాకాలం 2022-23 సీజన్‌లో 91.385 ఎకరాలలో పత్తిపంట సాగుచేసినట్లు ఇందులో 71 లక్షల 31 వేల 80 క్వింటాళ్ల పంట దిగుబడి అంచనా ఉందని తెలిపారు. 8 శాతం తేమ కలిగిన పత్తికి క్వింటాకు 6,380 రూపాయలు కనీస మద్దతు ధర లభిస్తుందని, రైతులు నాణ్యత కలిగిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా చూడాలని, పత్తి కేంద్రాల వద్ద రవాణాకు వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అధికారులు వెంకట్‌రెడ్డి, ఉమా మహేశ్వర్ రావు, లక్ష్మినారాయణ, రమేష్ రాథోడ్, నాగేశ్వరకరావు, విజయ్ కుమార్, రమణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు శాంత, ఉమ, మార్కెట్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా నిర్మూలన కోసం వైద్య సిబ్బంది చిత్తశుద్దితో పనిచేయాలి

## రాష్ట్ర ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ తుకారాం బట్టు

**సంగెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

ఫైలేరియా వ్యాధి నిర్మూలన కోసం జిల్లా వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ తుకారాం బట్టు సూచించారు. వరంగల్ జిల్లా సంగెం మండలంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి. అశోక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫైలేరియా బోదకాలు వ్యాధి నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాల తణిఖీ నిర్వహణ కోసం శనివారం తుకారం బట్టు, సంగెం మండల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు .అనంతరం వ్యాధి నివారణ మాత్రలు పంపిణీ చేసిన రికార్డులను క్షుణ్ణంగా తణికీ చేశారు. బోధకాలు వ్యాధి మండల పరిధిలోని గ్రామాల్లో ఏ దశలో వ్యాప్తిలో ఉంది కొత్తగా వ్యాధి ప్రబలతుందా అనే దానిపై అదేవిధిగా గ్రామాల్లో ప్రబలుతున్న వివిధ రకాల వైరస్‌ల ద్వారా వచ్చే వ్యాధులపై నివారణపై వైద్యాధికారులను సిబ్బందిని డాక్టర్ తుకారం బట్టు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుకారం బట్టు మాట్లాడుతూ దోమకాటు ద్వారా వచ్చే ఫైలేరియా వ్యాధి అనే బోధకాలు వాపు నిర్మూలన కోసం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వైద్య సిబ్బందితో పాటు ప్రజా ప్రతినిధులు అన్ని వర్గాల నాయకులు అధికారులు గ్రామాల్లో విస్తృతంగా బోధకాలు వ్యాధి వల్ల కలిగే ప్రమాదాన్ని ప్రజలు అవగాహణ కల్పిస్తూ ముందు జాగ్రత్త చర్యగా నివారణ మాత్రలు పంపిణీ చేయాలని అర్హులైన కుటుంబంలోని ప్రతి ఒక్కరూ మాత్రలు వేసుకొని బోధకాలు వ్యాధి మహమ్మారిని తరిమి కొట్టాలని ఆయన అన్నారు. ముఖ్యంగా దోమల నివారణ మందును గ్రామాల్లోనూ పట్టణాల్లోనూ వారానికి రెండు ధపాలుగా స్ప్రే చేయాలని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల వృద్ధిని నిరోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి పి.అశోక్, జిల్లా ఆరోగ్య కేంద్రం ప్రోగ్రాం అధికారి డాక్టర్ చల్లా మధుసూధన్, సబ్ యూనిట్ అధికారులు ఎం.శ్రీనివాస్, అబీదుల్లా ఖాన్, శ్రీనివాస్, హెచ్ఈఓ సత్యరాజ్, హెల్త్ సూపర్వైజర్ పి. సదానందం, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

